ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 28 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 37 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## చేతులు కలిపిన కామ్రేడ్స్?!

సీఎం రేవంత్‌తో సీపీఎం నేతల భేటీ



• 2లో

## హిందూ దేశంగా మార్చేందుకే

# రిజర్వేషన్‌లు రద్దు

## మోదీపై రేవంత్ ఫైర్

హైదరాబాద్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

2025తో ఆరెస్సెస్‌ను స్థాపించి వందేళ్లవుతుందని . ఈలోగా భారత్‌ను రిజర్వేషన్ రహిత హిందూదేశంగా మార్చాలని ఆరెస్సెస్ ఎప్పుడో చెప్పిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. . ఇందుకోసమే బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బలహీనవర్గాలపై మోదీ, అమిత్ షా సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ లోనేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, 400 లోక్ సభ స్థానాల్లో గెలిస్తే ఎవరి అవసరం లేకుండా రిజర్వేషన్లను రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర అని ఆరోపించారు. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు.

అరెస్సెస్ భావజాలం మనువాదభావజాలం కోసం బీజేపీ 400 సీట్లు కోరుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. . రిజర్వేషన్లను రద్దు చేసి హిందూ దేశంగా మార్చాలనేది బీజేపీ కుటిలయత్నమన్నారు. బీసీ రిజర్వేషన్లు పెరగాలంటే జనాభా లెక్క కావాలని%$% అందుకు కాంగ్రెస్ సిద్ధమన్నారు. కానీ ఏదో రకంగా రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కాంగ్రెస్ ప్రశ్నలకు మోదీ, అమిత్ షాలు సమాధానం చెప్పడం లేదన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు.

కేసీఆర్ కూడా రిజర్వేషన్ల రద్దు అంశంపై మాట్లాడటం లేదన్నారు. జైల్లో ఉన్న బిడ్డ కోసం బీజేపీకి సహకరిస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి, పోవాలంటే బీజేపీకి ఓటు వేయాలన్నారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి సాక్షిగా చెబుతున్నానని%$% పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తానని పునరుద్ఘాటించారు. హరీశ్ రావులాంటి వ్యక్తులు

మిగతా 2లో..



## అమెరికా హైవేపై కారు

# ప్రమాదం..

## ముగ్గురు భారతీయ మహిళలు మృతి



న్యూఢిల్లీ: అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గుజరాత్‌కు చెందిన ముగ్గురు మహిళల మృతిచెందారు. ఆనంద్ జిల్లాకు చెందిన రేఖాబెన్ పటేల్, సంగీతబెన్ పటేల్, మనీషాబెన్ పటేల్ ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ కరోలినాలోని గ్రీన్‌విల్లే కౌంటీలో ఆ ముగ్గురు ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి ప్రమాదానికి లోనైంది. ఎస్‌యూవీ వాహనం అన్ని లేన్లను దాటుకుంటూ.. 20 ఫీట్ల ఎత్తులో గాలిలోకి వెళ్లిందని, ఆ తర్వాత సమీపంలో ఉన్న చెట్లను ఢీకొన్నట్లు గ్రీన్‌విల్లే కౌంటీ పోలీసులు వెల్లడించారు. వాళ్లు ప్రయాణిస్తున్న వాహనం అతి వేగంగా వెళ్తున్నట్లు చీఫ్ డిప్యూటీ కరోనర్ మైక్ ఎల్లిస్ తెలిపారు. కారును ఓ చెట్టుపై గుర్తించామని, అది ముక్కలు ముక్కలైందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో ఒకరు మాత్రమే గాయాలతో బయటపడి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వాహనంలో ఉన్న డిటెక్షన్ సిస్టమ్ వల్ల ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు.

# అలంపూర్ బిడ్డనే గెలిపించాలి

## బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితే.. కాళ్లు తంగెళ్లు దాటడం లేదని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు సెటైర్లు వేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'అయ్యా ముఖ్యమంత్రి ఇదేం పనయ్యా బాబు. నువ్వు కొత్తగా ఏమీ ఇవ్వకున్నా. నడిచినదాన్నే నడిపించవచ్చు కదా? ఇప్పుడు ఇంకోటి చెబుతున్నరు. మేం ఐదెకరాలకే రైతుబంధు ఇస్తున్నం అంటున్నరు. ఆరెకరాలోడు ఏం పాపం చేసిండు.. పదెకరాలోడు ఏం పాపం చేసిండు. రైతులంటే అంత చులకననా? 20-30 ఎకరాలు ఇయ్యం అంటే అదొకమాట. కనీసం పది, పదిహేను ఎకరాలకైనా ఇవ్వాలి కదా? ఇయ్యల్నా వద్దా? వీళ్ల అయ్య సొత్తు ఏమన్నా పోతదా? వీళ్ల జాగీరు పోతదా? ప్రజల సొమ్మే కదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇంత దుర్మార్గం ఎందుకు?

'ప్రపంచంలో ఈ రోజు గవర్నమెంట్

మిగతా 2లో..



## 6 గ్యారెంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే

# పోటీ నుండి తప్పుకుంటా..

- డేట్, టైం, వేదిక మీరే నిర్ణయించండి
- నిరూపించకపోతే కాంగ్రెస్ అభ్యర్థులంతా పోటీ నుండి తప్పుకోవాలి
- అసలు శ్రీరాముడంటే మీకెందుకంత కసి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై విరుచుకుపడ్డ బండి సంజయ్

కరీంనగర్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

ఆరు గ్యారెంటీలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటానని కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సభలు చేశారు. శనివారం కరీంనగర్ లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ%$% 6 గ్యారెంటీల అమలుపై చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు డ్రామాలాడుతూ మీడియాలో

మిగతా 2లో..



## బాబూమోహన్ నామినేషన్

# తిరస్కరణ

- మంద జగన్నాథం నామినేషన్ సైతం
- 17 స్థానాలకు దాఖలైన నామినేషన్లు 893
- తిరస్కరణకు గురైన నామినేషన్లు 267
- నేటి నుంచి ప్రారంభమైన నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ

• 2లో



# కాంగ్రెస్ ఖతమేనట్టే!

• 2లో

- ఆగస్టు 15న రుణమాఫీ మోసం పార్ట్-2
- ఎన్నికల్లో కాంగ్రెస్-బీజేపీ సహకారం
- దేశంలో బీజేపీకి 220 సీట్లకు మించి రావు
- బీజేపీని నిలువరించేది బీఆర్ఎస్ ఒక్కటే
- కేసీఆర్‌ను ప్రజలు గుర్తుచేసుకోని రోజులేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్






# మేడిగడ్డను అట్లా వదిలేస్తే ఎట్లా?


- బరాజ్ రక్షణకు తక్షణ చర్యలు తీసుకోండి
- తక్షణం ఎన్డీఎస్ఏకు లేఖ రాయండి
- సాగునీటి కార్యదర్శికి ఘోష్ ఆదేశం

• 2లో

## బీజేపీ మళ్లీ వస్తే

# రిజర్వేషన్లు రద్దు

## రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి, రాజ్యాంగాన్ని మార్చివేయడమే బీజేపీ లక్ష్యమని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. వారు మళ్లీ అధికారంలోకి వస్తే దళితులు, గిరిజనులు, బీసీలకు రిజర్వేషన్లు ఎత్తివేస్తారని చెప్పారు.ఇందుకు ఆ పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలు, వ్యాఖ్యలే నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ ఉన్నంతవరకు ఏ శక్తీ రిజర్వేషన్లను

మిగతా 2లో..

# కాంగ్రెస్ ఖతమైనట్టే!

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గడ్డుకాలం ఎదుర్కొంటున్నదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయన పార్లమెంటు పరిధిలోనే గింగిరాలు తిరిగుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పర్యటిస్తున్న ఆయనకు క్షేత్రస్థాయి పరిస్థితులు అర్థమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతృప్తిగా లేదన్న కేటీఆర్, ప్రజలు నిత్యం కేసీఆర్‌ను తలచుకుంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం వారికి భస్మాసుర హస్తం కానుందని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో శనివారం కేటీఆర్ మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. దేశంలో బీజేపీని ఎదుర్కొంటున్నది ప్రాంతీయ పార్టీలేనని, కాంగ్రెస్‌కు దానిని ఎదుర్కొనే సత్తా లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 220 సీట్లు దాటే పరిస్థితి లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజకీయాలను కేసీఆర్ శాసించాలంటే బీఆర్ఎస్‌ను 10-12 స్థానాల్లో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఆగస్టు 15 రుణమాఫీ మోసం పార్ట్-2

రేవంత్‌రెడ్డి మాటమీద నిలబడే వ్యక్తి కాదని, ఆగస్టు 15 లోపు రుణమాఫీ అని చెప్పడం మోసం పార్ట్-2లో భాగమని కేటీఆర్ విమర్శించారు. ఆయనకు క్షేత్రస్థాయిలో పరిస్థితి అర్థమైంది కాబట్టే ఆయన తన సొంత నియోజకవర్గం మహబూబ్‌నగర్‌కు పదిసార్లు వెళ్లారని ఎద్దేవా చేశారు. ప్రజల మూడ్ మారిందని, కాంగ్రెస్‌కు గడ్డుకాలం మొదలైందని చెప్పారు. సీఎంవి అన్నీ ఉద్దెర మాటలేనని, బస్సు ఉద్దెర, సిలిండర్ ఉద్దెర, కరెంటు కూడా ఉద్దెరేనని.. ఇప్పటి వరకు ఎవరి ఖాతాలోనూ రూపాయి కూడా పడలేదనని తెలిపారు. రూ. 4 వేల పింఛన్, ఆడబిడ్డలకు రూ. 2500, రూ. 500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, కౌలు రైతులకు భరోసా, నిరుద్యోగులకు రూ. 4వేల భృతి, ఫ్రీ స్కూటీ, తులం బంగారం వంటివి అతీగతీ లేకుండా పోయాయని, ఉన్న రైతుబంధుకు కూడా దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకసారి మోసపోతే అది మోసం చేసినవాడి తప్పని, రెండోసారి కూడా అదే వ్యక్తి చేతిలో మోసపోతే అది మన తప్పు అవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు మోసం పార్ట్-1లో భాగంగా రుణమాఫీ డిసెంబర్ 9న రిలీజ్ అన్నారని, ఓట్లు వేయించుకుని గట్టెక్కాక.. మోసం పార్ట్-2లో భాగంగా రుణమాఫీ ఆగస్టు-15 అంటూ కొత్త మోసానికి తెరతీశారని మండిపడ్డారు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని రెండుసార్లు చెప్పి మాట నిలుపుకోలేదని కేటీఆర్ గుర్తుచేశారు.

మహబూబ్‌నగర్, చేవెళ్ల ఇన్‌చార్జిని తానేనని రేవంత్ తొలుత ప్రకటించుకున్నారు. రెండుచోట్లా పరాజయం పక్కా అని తేలిపోవడంతో ఇన్‌చార్జ్‌గా తప్పుకున్నారు. భట్టి విక్రమార్క కూడా రెండు సీట్లకు ఇన్‌చార్జిగా ఉండగా ఆ తర్వాత తప్పుకోవడంతోనే పరాజయం ఓటమి తేలిపోయింది.

ప్రజలు నమ్మేది బీఆర్ఎస్‌నే

చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజిగిరిలో తాము బలంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రజలు బీఆర్ఎస్‌నే నమ్ముతున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ మార్పు మొదలైందని, ప్రజలకు కాంగ్రెస్ తత్వం బోధపడిందని చెప్పారు. మైనార్టీ నుంచి ఒక్క మంత్రి కూడా లేరని, రంజాన్ తోఫా లేదు, క్రిస్మస్ కానుక లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 46 లక్షలమంది ఆసరా పింఛన్‌దారులకు చేయూత అని చేయిచ్చారని ఆరోపించారు. 100 రోజుల్లో 1.67 కోట్లమంది ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500 ఇస్తామని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయకుంటే ఫ్రీ బస్సు పథకాన్ని ఎత్తివేస్తామని ప్రజలను ముఖ్యమంత్రి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు.

20 సార్లు అన్నా.. సప్పుడు లేదు

ఇఫ్తార్ విందులో సీఏఏ, ఎన్ఆర్సీపై మీ వైఖరేంటో చెప్పాలన్న అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నకు రేవంత్ ఒక్క మాటా మాట్లాడలేదని, రేవంత్ బీజేపీలోకి జంప్ అవుతాడంటూ తాను 20సార్లు అంటే దానిపైనా స్పందించడం లేదని కేటీఆర్ గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి మార్చి 15కు వంద రోజులు అయ్యాయని, ఆగస్టు 15 నాటికి 250 రోజులు అవుతాయని, అప్పటికీ హామీలు అమలు చెయ్యవా? అని ప్రశ్నించారు. హరీశ్ కూడా అదే అడిగారని, రేవంత్‌కు సత్తా ఉంటే స్పందించాలని కోరారు. రేవంత్ రుణమాఫీ నేతిబీరకాయలోని నెయ్యిలాంటిదేనని ఎద్దేవా చేశారు. మోదీని రాహుల్‌గాంధీ చౌకీదార్ చోర్ అంటారని.. చౌకీదార్ చోర్ హమారే బడే భాయ్ అని రేవంత్ అంటారని, ఆయన ఎవరి కోసం పనిచేస్తున్నారో ప్రజలకు అర్థంకావడం లేదని ఎద్దేవా చేశారు.

బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీల్లోకి వెళ్లినవారు అక్కడ కంఫర్ట్‌గా లేరు. కాంగ్రెస్‌లోకి వెళ్లినవారు రేవంత్‌తో డీల్ చేసుకుని వెళ్లారు. పార్టీ మారిన నాయకుల పరిస్థితి ఏమిటో ఎన్నికల తరువాత బయటపడుతుంది. కేసీఆర్ పక్కన కూర్చునే కేకే కాంగ్రెస్‌లో ఎక్కడా కనిపించడం లేదు. పార్టీని విడిచి వెళ్లిన వారి వల్ల కొంత నష్టం జరిగిన మాట వాస్తవమే.

కేసీఆర్‌ను గెలిపిస్తే మోసగాళ్లకు బుద్ధి

2014లో బడే భాయ్ బడా మోసం చేస్తే, 2023లో చోటే భాయ్ కూడా బడా మోసం చేశారని కేటీఆర్ విమర్శించారు. ఈ మోసగాళ్లకు బుద్ధి చెప్పేందుకు కేసీఆర్‌ను తిరిగి గెలిపించాలని కోరారు. మోదీ తెలంగాణ పుట్టకనే అవమానించారని, ఒకటికి పదిసార్లు విషం చిమ్మారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్యాస్ నుంచి డీజిల్ పెట్రోలు వరకు అన్ని ధరలు పెంచేసి మోదీ దేశ ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. క్రూడాయిల్ ధరలు తగ్గినా చమురు ధరలు మాత్రం తగ్గడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులకు జనామోదం, క్యాడర్ ఆమోదం లేదని తెలిపారు. వరంగల్‌లో కడియం శ్రీహరిని కాంగ్రెస్‌లో చేర్చుకోగానే మూడో స్థానంలోకి వెళ్లారని అన్నారు. బీఆర్ఎస్‌ను గెలవనివ్వకుండా చేయడమే కాంగ్రెస్, బీజేపీ లక్ష్యమని, అందుకు ఆ పార్టీలు కొన్ని స్థానాల్లో నిలబెట్టిన అభ్యర్థులే సాక్ష్యమని పేర్కొన్నారు.

బస్సుయాత్రకు బ్రహ్మరథం

కేసీఆర్ బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కేటీఆర్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ 10-12 స్థానాల్లో గెలిస్తే రాష్ట్ర రాజకీయాల్లో చాలా మార్పులు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. గట్టిగా కష్టపడితే 12 స్థానాలు గెలుచుకోవడం కష్టం కాదని తెలిపారు. ప్రజలు విజ్ఞతతో ఓట్లు వేయాలని కోరారు. రేవంత్ ప్రభుత్వంలో కమ్మ, ముదిరాజ్, మాదిగ, మైనార్టీ వర్గాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయని, ఆయా వర్గాలకు సీట్లు ఇవ్వలేదని కేటీఆర్ గుర్తుచేశారు. బీఆర్ఎస్ మాత్రం సామాజిక సమతూకం పాటించిందని తెలిపారు. ఏ వర్గాన్నీ విస్మరించకుండా సీట్లు ఇచ్చామని గుర్తు చేశారు.

మాల్లారెడ్డివి మునగచెట్టు ఎక్కించే మాటలు

మీడియా తన చుట్టూ ఉన్నప్పుడు మజాక్ చేస్తుండడం మల్లారెడ్డికి అలవాటేనని కేటీఆర్ పేర్కొన్నారు. ఈటలను మునగచెట్టు ఎక్కించి కిందపడేసేందుకే ఆయన గెలుస్తారని మల్లారెడ్డి అన్నారని తెలిపారు. మల్లారెడ్డి మాటలతో రాజేందర్ ఉబ్బితబ్బిబ్బయి ప్రచారాన్ని బంద్ పెడితే బీఆర్ఎస్ స్పీడ్ పెరుగుతుందని, తద్వారా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుస్తాడంటూ మల్లారెడ్డి మాటల్లోని ఆంతర్యాన్ని బయటపెట్టారు. ఈటలను గతంలో రెండుసీట్లలో ఓడించామని, ఈసారి కూడా ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మారిన నాయకులు పోటీ చేసిన స్థానాల్లోనే ఎక్కువ దృష్టి పెడతామని, వారిని ఓడించేందుకు కృషి చేస్తామని చెప్పారు. శారీరకంగా ఇబ్బంది పడుతున్నప్పటికీ రైతుల కోసం కేసీఆర్ పర్యటిస్తున్నారని, క్యాడర్‌లో ఉత్సాహం నింపుతున్నారని తెలిపారు. ఎన్నికల తర్వాత పార్టీ సంస్థాగత నిర్మాణం చేపడతామని, ప్రజా సమస్యలపై పోరాడతామని స్పష్టం చేశారు.

400 సీట్లు అంటూ మోదీ ఉత్తర కుమారుడి ప్రగల్భాలు పలుకుతున్నారు. బీజేపీకి 220 సీట్లకు మించి వచ్చే ప్రసక్తే లేదు. 2014లో దేశం మొత్తం మోదీ గాలి వీచినా తెలంగాణలో మాత్రం బీజేపీని బీఆర్ఎస్ అడ్డుకున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కలిసి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి.

దేశ ప్రయోజనాల కోసం అంశాలవారీ మద్దతు

దేశానికి ఉపయోగం ఉంటుందనే జీఎస్టీ, నోట్ల రద్దుకు అప్పట్లో మద్దతు తెలిపామని కేటీఆర్ గుర్తుచేసుకున్నారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంటులో ఓటు వేశామని, సీఏఏ, ఎన్ఆర్సీలకు అసెంబ్లీలో తీర్మానం చేశామని, విభజన చట్టంలోని హామీల గురించి కొట్లాడామని పేర్కొన్నారు. దళితుడు రాష్ట్రపతిగా, తెలుగువ్యక్తి ఉపరాష్ట్రపతిగా పోటీలో ఉంటే మద్దతు తెలిపామని పేర్కొన్నారు. బీజేపీకి తాము ఇచ్చింది అంశాలవారీ మద్దతు మాత్రమేనని పేర్కొన్నారు. చాలా బిల్లలకు కాంగ్రెస్ మద్దతు తెలిపిందని, అంతమాత్రాన ఆ రెండు పార్టీలూ ఒకటే అని అనలేమని చెప్పారు.

అక్కడ తిడుతూ ఇక్కడ మద్దతు

కాంగ్రెస్ నాయకులు కేరళ వెళ్లి తిడతారని, మిగిలిన రాష్ట్రాల్లో మాత్రం కలిసి పనిచేస్తారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళలో సీపీంఎను రేవంత్‌రెడ్డి బండబూతులు తిట్టినా ఇక్కడ మాత్రం వారు కాంగ్రెస్‌కే మద్దతు ఇస్తారని, అది వారికే చెల్లిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిటీ కేసీఆర్‌ను పిలిస్తే ఆయన హాజరవుతారని పేర్కొన్నారు. సిరిసిల్లలో సాంచాలు నడవక నలుగురు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడోసారి గెలిచి ఉంటే మహారాష్ట్రలో పోటీచేసి ఉండేవారమన్న కేటీఆర్.. ఏపీలో మాత్రం ప్రాంతీయ పార్టీలే గెలవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. అక్కడ జగన్ గెలుస్తారని తమకు సమాచారం ఉందని కేటీఆర్ తెలిపారు.

వారందరికీ పాదాభివందనం

ఒక రాజకీయ పార్టీ %శీ%23 సంవత్సరాలు పూర్తి చేసుకోవడమంటే చిన్న విషయం కాదని కేటీఆర్ పేర్కొన్నారు. దేశ రాజకీయ చరిత్రలో ఒక ప్రాంతీయ పార్టీగా ప్రయాణం మొదలు పెట్టి, ఈ స్థాయికి చేరుకోవడమంటే మాములు విషయం కాదని అన్నారు. 24 ఏండ్లలో 14 సంవత్సరాలు ఉద్యమం, 10 ఏండ్లు ప్రభుత్వంలో ఉన్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారుందరికీ పాదాభివందనం చేస్తునట్టు చెప్పారు. వారు లేకపోతే తాము లేమని, వారు ఆనాడు చేసిన అసమాన పోరాటాలే ప్రభుత్వంలో రావడానికి, 33 జిల్లాల్లో పార్టీ వేళ్లునుకోవడానికి కారణమైందని వివరించారు. పిడికెడు మందితో జలదృశ్యంలో ప్రారంభమైన టీఆర్ఎస్.. తెలంగాణను సుజల దృశ్యంగా మార్చిందని పేర్కొన్నారు. మేధావులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, యువత, సబ్బండవర్గాలకు శిరసు వంచి ధన్యవాదాలు తెలుపుకొంటున్నట్టు చెప్పారు. మీరు చూపిన బాటలోనే ముందుకు నడుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నట్టు పేర్కొన్నారు. డిసెంబర్ 3 నుంచి గత 144 రోజులుగా ప్రతి రోజు ఏదో ఒక సందర్భంలో కేసీఆర్‌ను తలుచుకోని వారులేరని పేర్కొన్నారు. కేసీఆర్ మళ్లీ వస్తే బాగుంటదని ప్రజలు ఆలోచిస్తున్నారని చెప్పారు.

ఢిల్లీ లిక్కర్ స్కాం జరగలేదని, కేజ్రీవాల్ అరెస్ట్ అన్యాయమని రాహుల్‌గాంధీ అంటారు. మద్యం కుంభకోణం జరిగిందని, కవిత అరెస్ట్ న్యాయమేనని రేవంత్ అంటారు. ఒకే కేసులో అరెస్ట్ అయిన ఇద్దరిపై కాంగ్రెస్ పార్టీకి రెండు రకాల వైఖరి ఎలా ఉంటుంది.

కడియంను ఎవరూ కాపాడలేరు

వరంగల్ ప్రజల హృదయాలను కడియం శ్రీహరి తీవంగా గాయపరిచారని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ప్రచారం చేసినా కడియంను కాపాడలేరని తేల్చిచెప్పారు. కడియం శ్రీహరి ఉద్యమ ద్రోహి అని, ఆయనకు కేసీఆర్ చాలా పదవులు ఇచ్చారని, చివరికి ఆయన బిడ్డకు ఎంపీ టికెట్ కూడా ఇచ్చారని గుర్తుచేశారు. ఆయన చేసిన మోసాన్ని పార్టీ కార్యకర్తలు కూడా జీర్ణించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. కాకతీయ కళాతోరణాన్ని అధికారిక ముద్ర నుంచి తీసేస్తామన్న రేవంత్‌రెడ్డి వరంగల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## హిందూ దేశంగా మార్చేందుకే
# రిజర్వేషన్‌లు రద్దు

రాజీనామా చేస్తే పీడ పోతుందన్నారు.

మల్కాజ్‌గిరి లోక్ సభ సీటు నుంచి ఈటల రాజేందర్ గెలుస్తారని మాట్లాడిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ సమర్థించడం విడ్డూరమని రేవంత్ విమర్శించారు. నిన్నటికి నిన్న మల్లారెడ్డి అత్యుత్సాహంతోనో%ూ% అమాయకంగానో ఈటెల రాజేందర్ గెలుస్తున్నాడని చెప్పాడని గుర్తు చేశారు. బీజేపీతో కనుక బీఆర్ఎస్ పార్టీకి నిజంగానే వైరం ఉంటే మల్లారెడ్డి వెంటనే కేటీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

మల్లారెడ్డిని సస్పెండ్ చేయకపోగా%ూ% ఆయన వ్యాఖ్యలను కేటీఆర్ సమర్థించారని మండిపడ్డారు. గత లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి తనను ఓడించేందుకు 31 సమావేశాలు పెట్టారని%ూ%

ఇప్పుడు ఒక్క సభ కూడా పెట్టలేదన్నారు. ఐదు స్థానాల్లో బీజేపీని గెలిపించడం కోసం కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈటల గెలుస్తారని చెప్పి మల్లారెడ్డి ఉన్నది ఉన్నట్లు చెప్పి కుండ పగులగొట్టారన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే అలా మాట్లాడితే కనీసం షోకాజ్ నోటీసు ఇవ్వలేదని%ూ% వివరణ కూడా అడగలేదన్నారు. అలాంటి కేటీఆర్ బీజేపీని ఓడిస్తానని రంకెలు వేయడం విడ్డూరమన్నారు. ఇప్పటి వరకు ఈటల రాజేందర్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్‌లను ఏమీ అనడం లేదని, బీఆర్ఎస్ అగ్రనాయకులు కూడా ఈటెలను ఏమీ అనడం లేదన్నారు.

బకాసురుడివా గంటలు గంటలు తినడానికి

తాను మహబూబ్ నగర్‌లో తింటుంటే రెండుసార్లు కరెంట్ పోయిందని కేసీఆర్ చెబుతున్నారని%ూ% గంటలు గంటలు తినడానికి ఆయన ఏమైనా బకాసురుడా? అని ఎద్దేవా చేశారు. ఇదివరకు సూర్యాపేటలోనూ ఇలాగే చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్ ఇన్ని అబద్దాలు ఆడటం ఎందుకని ప్రశ్నించారు. తాము వంద రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేసినందుకు తిడుతున్నారా? అని ధ్వజమెత్తారు. పదేళ్లు అధికారంలో ఉన్న మోదీని ఏమనకుండా కష్టపడుతున్న తమను ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. జైల్లో ఉన్న కూతురు కోసం బీజేపీతో అంటకాగారన్నారు. అధికారంలో లేకుంటే చస్తామా? ఏమిటి అన్నారు రేవంత్ .

## 6 గ్యారెంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే
# పోటీ నుండి తప్పుకుంటా..

బ్రేకింగుల కోసం యత్నిస్తున్నారని మండిపడ్డారు. వంద రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. గ్యారెంటీలు అమలు చేసినట్లు పచ్చి అబద్ధాలాడుతున్నారని, మీకు సవాల్ చేస్తున్నా.. వాటిని అమలు చేసినట్లు నిరూపిస్తే తాను ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుంటా.. అవసరమైతే కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు సిద్ధమేనన్నారు.

నిరూపించకపోతే కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థులు ఎన్నికల బరి నుండి తప్పుకునేందుకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇచ్చినట్లు, విద్యార్థినిలకు స్కూటీలు అందించినట్లు, రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు రూ. 15000 ఇచ్చినట్లు, ఇల్లు లేని వారికి స్థలం అందించడంతో పాటు నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినట్లు, ఆసరా పింఛన్లను 4 వేలకు పెంచినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటానన్నారు.

దమ్ముంటే ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, కాంగ్రెస్ నాయకులు తన సవాల్ ను స్వీకరించి అమరవీరుల స్తూపం వద్ద కానీ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద కానీ డేట్, టైం ఫిక్స్ చేసి చెప్తే చర్చకు వస్తానన్నారు. దేశంలోని అన్ని మతాలు, వర్గాలను సమానంగా చూడాలన్నదే బీజేపీ విధానమని, కానీ బీజేపీ ఏది మాట్లాడినా మతతత్వమని ముద్రవేసే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇతర మతస్తుల ముందు హిందూ మతాన్ని హేళన చేసేలా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఓట్ల కోసం సనాతన ధర్మాన్ని, హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కించపరుస్తారా.. అసలు వీళ్లు హిందువులేనా అని అనుమానం వస్తుందన్నారు. మాట్లాడితే అయోధ్య అక్షింతలను కించపరుస్తున్నారు.. అసలు రాముడంటే ఎందుకంత కసి, రాముల వారి అక్షింతలను, ప్రసాదాన్ని కూడా కించపరుస్తున్నారన్నారు. ఒకాయన రేషన్ బియ్యం అంటారు.. నిన్న కేసీఆర్ అక్షింతలు పంచితే తీర్థ ప్రసాదాలు పంచితే కడుపు నిండుతదా అని మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

## బాబూమోహన్ నామినేషన్
# తిరస్కరణ

హైదరాబాద్ %-% తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించిన నటుడు, మాజీ ఎమ్మెల్యే బాబూమోహన్ ఆశలు నామినేషన్ పరిశీలన రోజునే ఆవిరయ్యాయి. వరంగల్ ఎంపీ సీటుకు దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లో ప్రతిపాదించిన వ్యక్తుల సంతకాలు లేకపోవడంతో తిరస్కరించారు ఎన్నికల అధికారులు. ఇటీవలే బాబూమోహన్ ప్రజాశాంతి పార్టీలో చేరారు.. చేరినంత వేగంగా ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు.. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని భావించినా నామినేషన్ తిరస్కరణతో డీలా పడ్డారు..

ఇక సీనియర్ నేత, మాజీ ఎంపీ మందా జగన్నాథం నాగర్ కర్నూలు స్థానానికి బీఎస్పీఅభ్యర్థిగా వేసిన నామినేషన్ సైతం తిరస్కరించారు అధికారులు.. బీ ఫామ్ జత చేయకపోవడంతో నామినేషన్ ను తిరస్కరణకు గురైంది.. ఇదిలా ఉంటే తెలంగాణలో మొత్తం 17 సీట్లకు 893 మంది నామినేషన్లు వేశారు. అందులో 267 మంది నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. ఇక నేటి నుంచి నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం కొనసాగుతున్నది.

## బీజేపీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు రద్దు

తొలగించలేదని హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం హిందీలో ట్వీట్ చేశారు. రిజర్వేషన్లను ఎత్తివేయాలన్నది బీజేపీ ఆలోచన కాగా, ఆ పార్టీ మాత్రం కాంగ్రెస్ వస్తే రిజర్వేషన్లు తీసివేస్తారని తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు.

# అలంపూర్ బిడ్డనే గెలిపించాలి




సపోర్టు లేకుండా ఏ దేశంలో వ్యవసాయం జరుగతలేదు. అందుకే నా మెదడు కరగవెట్టి.. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబంధు తీసుకువచ్చినం. టంచన్‌గా పడుతుంటే.. టింగు టింగుమని మీ సెల్‌ఫోన్లు మోగుతుండే. బ్రహ్మాండంగా మీరు పంటలు పండించారు. ధాన్యపు రాశులు వచ్చినయ్. మీరు నడి ఇంట్లో పడుకొని ఉంటే.. పొద్దుగాల పోతే పొలం పారి కనిపిస్తుండే. ఎందుకు ఈ నాలుగైదు నెలలకు ఇంత దుర్మార్గం ఎందుకు? తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్‌కు పంచాయితీ పడ్డది. ప్రజల తరఫున మాట్లాడేందుకు పంజు ఎవరు? కేసీఆర్ కొట్లాడాలా? యుద్ధం చేద్దామా?' అని కేసీఆర్ ప్రశ్నించగా.. కొట్లాడుదాం.. యుద్ధం చేద్దామంటూ' జనం నినదించారు. 'మీ అందరికీ దండం పెట్టి ఒకటే మాట చెబుతున్నా. మీరు మద్దతు ఇవ్వండి. నా ప్రాణంపోయినా తెలంగాణ తెస్తా అని చెప్పి.. తెలంగాణ తెచ్చిన. మళ్లీ ఇవాళ నేను మిమ్మల్ని కోరుతున్నా. మీ తరఫున వాదించాలంటే.. దుర్మార్గపు కాంగ్రెస్ మెడలు వంచాలంటే నాకు మీ బలం ఇవ్వాలి' అన్నారు.

అలంపూర్ బిడ్డనే గెలిపించాలి

'ఇక్కడ చదువుకున్న మాజీ ఐపీఎస్ అధికారి మన ప్రవీణ్‌కుమార్ గెలవాలి. ప్రవీణ్ అల్లాటప్ప రాజకీయ నాయకుడు కాదు. మాజీ ఐపీఎస్ అధికారి. ఇప్పుడేం మాట అన్నడు. నాగర్ కర్నూల్ నియోజకవర్గాన్ని ప్రపంచంలో పెట్టే స్థాయికి తీసుకుపోయే బాధ్యత నాది అని ఆయన మాట్లాండిడు. ఆయన ఎవరో కాదు. అలంపూర్‌లో పుట్టిన బిడ్డ. సొంత గడ్డకు సేవ చేయాలని మీ ముందుకు వచ్చాడు. ఆయనకు మీ బలాన్ని ఇస్తే.. ప్రవీణ్‌కుమార్, నేను మిగతా బృందం అంతా కలిసి ఈ ముఖ్యమంత్రి మెడలు వంచి అన్ని హామీలు అమలు చేస్తామని మనవి చేస్తున్నా. ఆ చైతన్యం రావాలి. యువ సోదరులకు మనవి చేస్తున్నా. ఈ రాష్ట్రం, ఈ దేశం మీది.. బుద్ధితో ఆలోచన చేయాలి. ఓ ఒరవడిలో కొట్టుకుపోవద్దు. మీ భవిష్యత్తు, ఈ రాష్ట్రం ముఖ్యం. ఓట్లు, ఎన్నికలు, నాయకులు వస్తూ ఉంటున్నారు. పోతుంటారు. కానీ, మన బతుకులు నిజం. మన బతుకులు నిజంగా ఉండాలి' అని పిలుపునిచ్చారు.

# మేడిగడ్డను అట్లా వదిలేస్తే ఎట్లా?

మేడిగడ్డ బరాజ్‌కు మరింత నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆది నుంచీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు జస్టిస్ పినాకి చంద్రఘోష్ కూడా అదే తరహాలో నీటి పారుదల శాఖను ఆదేశించడం గమనార్హం.

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులో కుంగుబాటుకు గురైన మేడిగడ్డ బరాజ్ బ్లాక్‌ను అలా వదిలేస్తే ఎలా? అని జ్యుడీషియల్ విచారణ కమిటీ చైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ అభిప్రాయపడినట్టు విశ్వసనీయంగా తెలిసింది. జూన్ నెలలోనే ప్రాణహితకు ఇన్‌ఫ్లో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బరాజ్‌లో తదుపరి నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. ఈ మేరకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ)కి లేఖ రాసి, తక్షణం చేపట్టాల్సిన మరమ్మతులు, చర్యలపై మధ్యంతర నివేదిక తెప్పించుకోవాలని సూచించారు. అదేవిధంగా అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై కూడా నివేదిక తెప్పించుకోవాలని సూచించినట్టు తెలిసింది. మేడిగడ్డ బరాజ్ ఏడో బ్లాక్‌లో మూడు పిల్లర్లు కుంగిన విషయం తెలిసిందే. దీనిపై ఎన్డీఎస్ఏ కమిటీ పలు దఫాలుగా క్షేత్రస్థాయి పరిశీలన చేసింది.

ఈ కమిటీ నివేదిక సమర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల గడువు ఇచ్చింది. అయితే, జూన్‌లోనే వరదలు వచ్చే అవకాశం ఉండటంతో బరాజ్‌కు మరింత నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని నిపుణులు గతంలోనే సూచించారు. నీటిపారుదల శాఖ ఇంజినీర్లు సైతం తక్షణ చర్యలపై ఎన్డీఎస్ఏకు నివేదిక కూడా ఇచ్చారు. కానీ, ఎన్డీఎస్ఏ నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక అందలేదు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం కూడా 'ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చే వరకు వేచిచూద్దాం' అన్నట్టుగా వ్యవహరిస్తున్నది. దీంతో మధ్యంతర నివేదిక కోసం ఎన్డీఎస్ఏపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయడం లేదనే విమర్శలొస్తున్నాయి. రెండు, మూడురోజుల్లో ఎన్డీఎస్ఏ నివేదిక రాబోతున్నదని ఇటీవల నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించినా అలాంటిదేమీ రాలేదు. ఈ నేపథ్యంలో ఎన్డీఎస్ఏ మధ్యంతర నివేదికను వెంటనే తెప్పించుకోవాలని ప్రభుత్వానికి జస్టిస్ పినాకి చంద్రఘోష్ సూచించడం ప్రాధాన్యం సంతరించుకున్నది. బరాజ్‌కు మరింత నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆది నుంచీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అదే తరహాలో తాజాగా జస్టిస్ పినాకి చంద్రఘోష్ కూడా నీటి పారుదల శాఖను ఆదేశించడం విశేషం.

నీటిపారుదల శాఖ అధికారులతో ఘోష్ భేటీ

కాళేశ్వరంపై జ్యుడీషియల్ విచారణ చేపట్టిన ఘోష్.. శనివారం కోల్‌కతాకు వెళ్లేముందు అధికారులతో సమావేశమయ్యారు. మే నెలాఖరున లేదా జూన్‌లో గోదావరికి వరదలు రానున్న నేపథ్యంలో బరాజ్‌లు మరింత దెబ్బతినకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. దీనికోసం అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ నిపుణుల కమిటీ నివేదికను తెప్పించుకోవడానికి వీలుగా కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్‌కు లేఖ రాయాలని నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. ఆ నివేదికను వెనువెంటనే తెప్పించుకొని, దాని ఆధారంగా బరాజ్‌ల రక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విచారణలో ఎన్సీఎస్ఏ నివేదిక కూడా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

మే 8న రాష్ట్రానికి..

విచారణ కోసం ఈ నెల 24న హైదరాబాద్ వచ్చిన జస్టిస్ పినాకి చంద్రఘోష్, మూడురోజులపాటు హైదరాబాద్‌లో మకాం వేసిన అనంతరం శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కోల్‌కతాకు తిరిగి వెళ్లిపోయారు. మరోవైపు, కాళేశ్వరం విచారణపై పత్రికల్లో బహిరంగ ప్రకటనను విడుదల చేసి, విచారణకు అవసరమైన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మే 8న కోల్‌కతా నుంచి హైదరాబాద్ రానున్న ఆయన.. అదేరోజు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను సందర్శించనున్నారు. తదనంతరం హైదరాబాద్‌కు చేరుకొని.. కాగ్ నివేదికతోపాటు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మధ్యంతర నివేదిక, ఎన్టీఎస్ఏ నివేదికలపై అధ్యయనం చేసే అవకాశాలున్నాయి.

# చేతులు కలిపిన కామ్రేడ్స్?!

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)**

లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరితో పాటు ఇతర స్థానాల్లో మద్దతు ఇవ్వాలని సీపీఎం నేతలను పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ కోరారు. ముఖ్యమంత్రి నివాసంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, చెరుపల్లి సీతారాములు, వీరయ్య తదితరులు శనివారం భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం రేవంత్ మాట్లాడుతూ సీపీఎం నేతలతో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించామన్నారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు తమ ఎదుట కొన్ని ప్రతిపాదనలు పెట్టారని వెల్లడించారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తామన్నారు. దేశంలోనూ ఇండియా కూటమితో ఆ పార్టీ కలిసి పని చేయనుందన్నారు.. తెలంగాణలో మాత్రం ఒకట్రెండు విషయాల్లో సీపీఎంతో సందిగ్ధత ఉందని, దీన్ని త్వరలో పరిష్కరించుకుంటామని చెప్పారు. సీపీఎం సహకారంతో భవిష్యత్?లో ముందుకెళ్తాన్న సీఎం.. ఈ కలయిక కాంగ్రెస్ గెలుపునకు పని చేస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. కాగా, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. లోక్?సభ ఎన్నికల్లో తమ అభ్యర్థులను విరమించుకోవాలని సీఎం కోరినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బీజేపీ శక్తులను అడ్డుకునేందుకు కాంగ్రెస్?కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

# పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్ ను గెలిపించండి...

**పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్:**

నిరాడంబరుడు, నిస్వార్థ సేవాపరుడుయైన బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థియైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను అత్యధిక మెజారిటితో గెలిపించాలని కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్లమెంట్ ప్రచార కమిటీ సభ్యులు కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గలేదని, ప్రచార పర్వంలో ప్రజల నుండి లభిస్తున్న స్పందనే ఇందుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ పార్టీ కారు లోడుగానే ఉందని ఎప్పటికి ఖాళీ కాదని గుర్తుంచుకోవాలని ఇతర రాజకీయ పార్టీలకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ గత పదేండ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపుకు దోహదపడుతాయన్నారు. కాంగ్రెస్ నాయకులు కొందరు అసభ్యకర పదజాలంతో మా నాయకులపై అర్ధరహిత విమర్శలు చేస్తున్నారని ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. లేని యెడల అదే దొరనిని తాము అవాలంభించాలిసి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ఎంతో మంది ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఉన్నప్పటికీ దశాబ్దాల కాలంగా ఒకే కుటుంబానికి మాత్రమే ఎంపీ టికెట్లు కేటాయిస్తూ కష్టపడ్డ వారిని విస్మరిస్తుందని ఏద్దేవా చేశారు. మండలంలో ఈ ఎన్నికల్లో తప్పనిసరిగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్కు మెజార్టీ లభించడం తద్యమన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాయమాటలకు మోసపోయామని ప్రజలు బాధపడుతున్నారన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన హామీలు అమలు పరిచకుండా దాటవేసే దొరనిని అవలంబిస్తుందన్నారు. ఈ



సమావేశంలో ఎంపిపి రాచకొండ లక్ష్మీరవి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పిటీసి మేకల సంపత్ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బాద్రపు మల్లేష్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ సర్పంచులు తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, ఆకుల గట్టయ్య, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, నాయకులు రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, బొల్లపెల్లి శంకర్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూల్చి వేత యత్నం ..

**మహిళలపై దాడులు తగవు..**

**నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలి..**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు డిమాండ్..**

**సంఘటన స్థలాన్ని సందర్శించిన ప్రజా సంఘాలు , మహిళా సంఘాలు..**









**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : కోర్టు పరిధిలో కేసు నడుస్తుండగాఈ స్థలం తమదని ఆరోపిస్తూ కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా కు చెందిన వ్యక్తులు శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీ 15వ లైన్ చివరి లో ఉన్న ఇంటిని రెండు జెసిబి లు , ఒక డోజర్ నూ తీసుకొని , ఇల్లు కూల్చి వేతకు ప్రయత్నించటం , ఆ సమయంలో ఇంటిలో ఉన్న మహిళలపై కర్రలతో మరియు రాళ్లతో దాడులకు పాల్పడటం భావ్యం కాదన్నారు . వెంటనే నిందితులను అరెస్టు చేసి , రిమాండ్ కు తరలించి , బాధితులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు డిమాండ్ చేశారు . శనివారం సంఘటన స్థలానికి ప్రజా సంఘాలు , మహిళా సంఘాలతో కలిసి సందర్శించి మాట్లాడారు . కోర్టు పరిధిలో ఇంటికి సంబంధించిన వివాదం ఉండగా చట్టాన్ని తమ చేతులలోకి తీసుకోవడం సమంజసం కాదని , ఖమ్మం నగరంలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా ఆగడాలకు ఇది ఒక నిదర్శనం అన్నారు . పోలీసులు వారితో పాటు ఉన్నతాధికారులు , ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై దృష్టి సారించి బాధితులకు న్యాయం చేకూర్చాలని కోరారు . స్థానిక పోలీసులు కొందరు , మరి కొందరు రాజకీయ నాయకులు ఇందులో కుమ్మక్కైనట్లు కనిపిస్తోందని వారు ఆరోపించారు . వీరి వెనక బడా రాజకీయ నేతలు ఉండటం వల్ల ఈ మాఫియా ఈ విధంగా రెచ్చిపోయిందని తెలిపారు . నిన్న మొన్నటి వరకు బి ఆర్ ఎస్ పార్టీలో ఉండి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తుల ప్రమేయం ఉందన్నారు . ఈ విషయంలో న్యాయం జరిగే వరకు తాము వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు . జిల్లాలో న్యాయం జరగకుంటే రాష్ట్రస్థాయిలో కూడా తాము ఉద్యమిస్తామన్నారు . వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భద్రాద్రి – కొత్తగూడెం జిల్లా కన్వీనర్ విక్టోరియా , బీసీ మహిళా సంఘం నాయకురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎస్.కె .నజీమా లు మాట్లాడుతూ ఇంటిలో మహిళలు ఉండగా కొందరు దుండగులు ఇల్లును కూల్చివేతకు ప్రయత్నించటం , మహిళలపై కర్రలు రాళ్లతో దాడులు పాల్పడటం హేయమైన చర్య అన్నారు . ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని , ఆ మంత్రులు దీనిపై వెంటనే దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఇలాంటి సంస్కృతి ఖమ్మం జిల్లాలో చోటు చేసుకోవటం భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని గమనించాలని సూచించారు . ఈ మహిళలకు తమ మహిళా సంఘాలు అండదండలుగా ఉంటాయని , పోలీసులు దీనిపై ఎలాంటి ఒత్తిడి లకు లోను కాకుండా చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బద్రునాయక్ , ఐక్య వేదిక ముఖ్య సలహాదారులు , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , వివిధ ప్రజా సంఘాలు , మహిళా సంఘాల నాయకులు పద్మ, దినకుమారి , ఉష , ఝాన్సీ , చందు , కృష్ణవేణి, సుశీల బాయ్ , స్వాతి , రవీందర్ నాయక్ , వీరన్న నాయక్ పాల్గొన్నారు .

## బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవంలో పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్





**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ ఏప్రిల్ 27 అక్షరం న్యూస్/**

ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామ లిబొడ్రాయి ప్రతిష్టాపనలి సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ బిజెపి టౌన్ ఇంచార్జ్ లిగుడిపూడి రాధాకృష్ణ ఆహ్వాన మేరకు అశోక్ నగర్ గ్రామానికి వెల్లి శ్రీ సీతారామచంద్రస్వామి,బొడ్రాయి దేవతలను దర్శించుకుని, అనంతరం గ్రామ ప్రజలకు బిజెపి నాయకులకు బొడ్రాయి శుభాకాంక్షలు తెలియజేసిన లిబిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ వీరితోపాటు .అసెంబ్లీ ప్రభారీ. సత్యపాల్ రెడ్డి నియోజకవర్గ నాయకులు డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్. కట్ల రాంచంద్రా రెడ్డి, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటి, సోషల్ మీడియా కన్వీనర్ కోమల్ల సప్తగిరి రెడ్డి,నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, ఖానాపూర్ మండల కార్యదర్శి భూడిద ముకేశ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఈసం లక్ష్మినారాయణ, నర్సంపేట పట్టణ బీజేవైఎం అధ్యక్ష కార్యదర్శులు అచ్చ దయాకర్, భవాని శంకర్,నర్సంపేట రూరల్ బీజేవైఎం అధ్యక్షులు ఆముదాల రమేష్,బూత్ అధ్యక్షులు గోలి అరవింద్ రెడ్డి, దుంకదువ్వ రంజిత్, ఎర్ర రాజు,నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి మంత్రి పొంగులేటి, రఘురాం రెడ్డి పూజలు..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)**

పాల్వంచ:కొత్తగూడెంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశానికి శనివారం సాయంత్రం వెళ్తూ.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి పాల్వంచలోని పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరంన్యూస్) ఏప్రిల్ 27:**

మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండ కొమురయ్య (79) శనివారం మృతి చెందారు. కొమురయ్య పార్థివ దేహానికి మండల కాంగ్రెస్ అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్ తో పాటు జిల్లా నాయకుడు మేకల నరేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే బాధిత కుటుంబానికి మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గూడెల్లి శిరీష సురేష్, పృథ్వి, అంజయ్య, పూజారి మదన్ మోహన్, చంద్రయ్య, పరుశరాములు, సతీష్, కృష్ణ, కరుణాకర్, బిక్షపతి, లచ్చయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

## జెసిబి యజమానికి జరిమానా విధించిన ఎమ్మార్వో

**శంకరపట్నం/కరీంనగర్/ఏప్రిల్ 27( అక్షరం న్యూస్ )**



శంకరపట్నం మండలం గొల్లపల్లి చెన్నవేని శ్రీనివాస్ పై శనివారం ఎమ్మార్వో అనుపమ రూ.50 వేల జరిమానా విధించారు.కొత్తగట్టు గ్రామ శివారులో ఇటీవల అక్రమంగా అనుమతులు లేకుండా అక్రమ మట్టిని తరలించినట్లు ఎమ్మార్వో అనుపమ,స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ నల్ల శ్రీవాణి ఆధ్వర్యంలో ప్రాథమిక విచారణలో తేలింది.ఈ విచారణలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడినట్లు రుజువు అవడంతో,శనివారం రూ.50 వేల జరిమానా విధించినట్లు ఎమ్మార్వో అనుపమ ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలో అనుమతులు లేకుండా మట్టిని తరలించినట్లయితే జరిమానా తో పాటు జెసిబిని సీజ్ చేస్తానని హెచ్చరించింది.

## నేత్రదాతకు ఘనంగా సంస్మరణ సభ



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్ )**

ఓదెల గ్రామానికి చెందిన నంది శంకరయ్య ఇటీవల మృతిచెందగా మృతుడి నేత్రాలను సమాజం హితం కోసం దానం చేశారు ఈ సందర్భంగా నేత్రదాత నేత్రదాత నంది శంకరయ్య 11వ రోజు సందర్భంగా. నేత్రదాత సహృహంలో సదా ఆశయ ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు ఈ సందర్భంగా నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించారు అనంతరం నేత్రదాత కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేశారు. .ఈ కార్యక్రమంలో క్యాతం వెంకటేశ్వర్లు ,డాక్టర్ వెంకటేశ్వర్లు, అల్లం సతీష్, సంతోష్,నవీన్ పాల్గొన్నారు సమాజ హితాన్ని కోరి నేత్రదానం చేసిన నంది శంకరయ్య కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు

## చేతికొచ్చిన పంట బుగ్గిపాలు

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 27 అక్షరం న్యూస్**

: మండలంలోని మల్యాల గ్రామ శివారులో రైతు కష్టం బుగ్గిపాలైంది.శనివారం ప్రమాదశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో చేతికొచ్చిన పంట కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయాయని ఓ రైతు ఆందోళన.వివరాల్లోకెళ్తే మల్యాల గ్రామానికి చెందిన పంజాల శంకరయ్య కు సర్వేనెంబర్ 66 లో తన సొంత భూమి 2:20 గుంటలు కాగా1.10 రబీ సీజన్లో నాటువేయగా వరి పొలం కోయడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూర్తిగా దగ్ధం కాగా తన పొలంలో ఉన్నటువంటి బోరు పైపులు కరెంటు తీగతో సహా పూర్తిగా బూడిదైపోయినాయని పంజాల శంకరయ్య తెలపడం జరిగినది. సుమారుగా లక్ష నుండి లక్ష యాభై వేలు ఆస్థి నష్టం జరిగినట్లు వారు తెలపడం జరిగింది



## డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల చొరవతో ఫారెస్ట్ ఆఫీస్ రహదారి పునరుద్ధరణ

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్.27/ అక్షరం న్యూస్**

పాల్వంచ ఫారెస్ట్ ఆఫీస్ రోడ్డుకు ఇరువైపులా రహదారిపై పెట్టిన బ్యారికేడ్లను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు శనివారం మునిసిపల్ కమీషనర్ ఏ. స్వామిని, ఫారెస్ట్ ఎఫ్.డి.ఓ దామోదర్ రెడ్డిని కలిసి బ్యారికేడ్లను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఆ రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారని, రహదారిని మూసివేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారన్నారు. రహదారి సౌకర్యాన్ని పునరుద్దరించాలనే కొత్వాల చొరవతో, మున్సిపల్, అటవీ శాఖాధికారులతో సమన్వయంగా చర్చించి, రాకపోకలను పునరుద్ధరణకు చర్యలు చేపట్టడంతో వివాదం ముగిసింది.

అధికారులను సమన్వయ పరిచి రహదారి సౌకర్యాన్ని కలిగించేలా కృషి చేసిన కొత్వాల ను ప్రజలు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్డిఎం కో–ఆర్డినేటర్ బద్ది కిషోర్, శిరసాని రమణ, ఎస్. కె. చాంద్ పాషా, హెచ్. మధు, ఎస్.కె నజీర్, మస్తాన్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి వేడుకలో పాల్గొన్న బలరాంనాయక్

**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ ఏప్రిల్ 27 అక్షరం న్యూస్/**

మండలంలోని అశోక్ నగర్ గ్రామం లో జరుగుతున్న బొడ్రాయి పండుగ కార్యక్రమం లో పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మహబూబాద్ కాంగ్రెస్ పార్టీపార్లమెంట్ ఎంపీ అభ్యర్థిపోరిక బలరా%శీ% నాయక్ఈ సందర్భంగా అశోక్ నగర్ గ్రామ ప్రజలు ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటున్న బొడ్రాయి పండుగలో భాగంగా గ్రామ దేవతకు ఘనంగా పూజలు నిర్వహించారు గ్రామ ప్రజలు సుఖసంతోషాలతోటి ఆయురారోగ్యాలతోటి సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# రఘు రాం రెడ్డికి భారీ మెజారిటీతో సోనియమ్మకు కానుకిద్దాం..

**అశ్వారావుపేట కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో మంత్రి పొంగులేటి**

**ప్రజా సేవకే రఘురాంరెడ్డి పోటీ చేస్తున్నారు: మంత్రి తుమ్మల**

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)











అశ్వారావుపేట: కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించి.. సోనియమ్మ కు కానుక అందజేద్దాం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి దమ్మపేట మండలం ముష్టిబండ వద్ద ఏర్పాటు చేసిన అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం లో మాట్లాడారు.

**రఘు రాం రెడ్డి కుటుంబానిది సేవా గుణం.. తుమ్మల**

రామ సహాయం రఘు రాం రెడ్డి తండ్రి సురేందర్ రెడ్డి గతంలో నాలుగు సార్లు ఎం పీ గా, నాలుగు సార్లు ఎమ్మెల్యే గా ఎంతో సేవ చేశారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు తనవంతుగాసేవ చేసేందుకే పోటీ చేస్తున్నారని తెలిపారు.

# ఖమ్మం రూరల్ పరిధిలోని వాహనాల తనిఖీలో పట్టుబడిన రూ.,42,86,290/-

**ఏలాంటి బిల్లులు లేకపోవడంతో Income Tax అధికారులకు సమాచారం ఇచ్చిన పోలీసులు.. కల్లూరులోని పెరువంచ అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద నిర్వహిస్తున్న తనిఖీలలో రూ.,, 1,65,000 సీజ్..**





ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ పరిధిలోని వెంకటగిరి క్రాస్ రోడ్ వద్ద పోలీసులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలో ఏలాంటి పత్రాలు/ బిల్లులు లేకుండా ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న 42.86,290/- లక్షల రూపాయలు సీజ్ చేసి ఆదాయపు పన్ను శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. లోకసభ సాదారణ ఎన్నికల నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలో తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందని , అందులో భాగంగా ఈరోజు వెంకటగిరి క్రాస్ రోడ్ వద్ద సిఐ అంజలి తమ సిబ్బందితో నిర్వహిస్తున్న తనిఖీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , సూజతనగర్ మండలానికి చెందిన ఓ వ్యక్తి మిర్యాలగూడ నుండి మణుగూరు వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులో ఎన్నికల నియమావళి విరుద్ధంగా
బిల్లులు లేకుండా నగదుతో ప్రయాణిస్తుండగా గుర్తించి
నగదు సీజ్ చేయడం జరిగిందన్నారు.

అదేవిధంగా కల్లూరులోని పెరువంచ అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద మోహరించిన పోలీసు మరియు %బూూ% బృందంతో నిర్వహిస్తున్న తనిఖీలలో
ఓ వ్యక్తి ఎలాంటి రశీదులు లేకుండా తిరువూరు మండలం మునుకుళ్ల గ్రామం నుండి ఖమ్మం రూరల్ పెద్దతండా తీసుకెళ్తన్న రూ.1,65,000 నగదు సీజ్ చేసినట్లు తెలిపారు.
నిబంధనలకు విరుద్ధంగా
సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి, సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 27 అక్షరం న్యూస్: మండలంలో వివిధ గ్రామాలలో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మల్యాల గ్రామానికి చెందిన జక్కే విద్యాసాగర్ గౌడ్ మరియు జగ్గయ్యపల్లె కి చెందిన దేవేందర్,తారుపల్లి గ్రామానికి చెందిన బొల్లి స్వామి తల్లి మధునమ్మ , పెగడపల్లి గ్రామానికి చెందిన గొడుగు వినోద్ కుమార్ మరియు సైండ్ల లింగయ్య , వెన్నంపల్లి గ్రామానికి చెందిన రాజేందర్ లు ఇటీవల మరణించారు వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేసి వారి చిత్రపటానికి పూలమాల వేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆయన వెంట,ఎంపీపీ నూనెటి సంపత్, నిదానాపురం దేవయ్య , సొసైటీ వైస్ చైర్మన్ కామెడీ సంధ్యా వెంకటరెడ్డి,ఆయా గ్రామాల ముఖ్య నాయకులు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



# నేను పక్కా లోకల్..

**మీ వాడిని ఆదరించండి..**

**తిమ్మారావుపేట లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు రోడ్డు షోకు జనం, పార్టీ కార్యకర్తలు నీరాజనం..**

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)



నేను పక్కా లోకల్.. మీలో ఒకడిని... మీ వాడిని...అందరివాడిని అక్కున చేర్చుకోండి... ఆదరించండి... నాకు ఓటు వేసి గెలిపించండి..మీకు నేను అన్ని విధాలా అండగా ఉండి ఐదేళ్లు కాపాడుకుంటానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఏన్కూరు మండలం తిమ్మారావుపేట లో శనివారం రాత్రి జరిగిన రోడ్డు షోకు ప్రజలు, కార్యకర్తలు ఉవ్వెత్తున హాజరై నీరాజనం పలికారు.నామ ను అక్కున చేర్చుకున్నారు.ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ రెండు సార్లు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపిస్తే తెలంగాణ ప్రయోజనాలు కాపాడడం తో పాటు పార్లమెంట్ సాక్షిగా జిల్లా ప్రజల సమస్యలపై గళం విప్పి, సాధించానని చెప్పారు. ఎంపీలందరికంటే ఎక్కువ రోజులు పార్లమెంట్ కు హాజరై ఎక్కువ ప్రశ్నలు అడిగి, ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు తెచ్చుకుని, జిల్లా ప్రజల గౌరవాన్ని దేశ స్థాయిలో పెంచానని అన్నారు.మళ్లీ ఇప్పుడు గెలిపించి పార్లమెంట్ కు పంపితే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. రాజకేయాల్లోకి రాకముందు నుంచే జిల్లా ప్రజలతో అనుబంధం ఉందన్నారు . పాల్వంచలో టెన్త్ వరకు, కొత్తగూడెంలో ఇంటర్ చదువుకున్నానని,తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో ట్రస్ట్ పెట్టి పేదలు, బడుగు బలహీన వర్గాల వారికి సేవా కార్యక్రమాలు చేశానని చెప్పారు. పిలిస్తే పలికే లోకల్ వాడినని, ఆశీర్వదించాలని అన్నారు. సంపాదించిన దానిలో కన్న బిడ్డలకు పెట్టుకున్నట్లు ప్రజల పెట్టుకుని, నిత్యం వారితో 30 ఏళ్లుగా మమేకమై ఉన్నానని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త నామనే అనుకుని గడప గడపకు వెళ్లి తలుపు తట్టి, కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించి , కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి, ప్రజలతో కలిసి పోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాణోత్ మదన్ లాల్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మండల, గ్రామ నాయకులతో పాటు జెట్పీటీసీ, ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శని, ఆదివారాల్లో వచ్చే వీకెండ్ నాయకులు.

వివేక్ ది కాంగ్రెస్ లో కుటుంబ పాలన కొనసాగుతోంది..

పెద్దపల్లిలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసిన వివేక్..

సింగరేణి కార్మికుడి బిడ్డగా ఆదరించి ఒక్క అవకాశం కల్పించండి...

గోదావరిఖనిలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్











పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 అక్షరం న్యూస్

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శని, ఆదివారాల్లో వచ్చే వీకెండ్ హైదరాబాద్ నాయకులని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు గోదావరిఖని లక్ష్మీ నగర్ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో వివేక్ వెంకటస్వామిది కుటుంబ పాలన సాగుతోందని విమర్శించారు. ఒకే కుటుంబం నుండి మూడు తరాలు ఉన్నారని వల్ల ఆస్తులు కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఎంపీగా పెద్దపల్లి నుండి గెలిచిన వివేక్ కుటుంబం దేశంలో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసుకొని లక్షల కోట్ల రూపాయలను సంపాదించారని అన్నారు. కానీ అధికారంలో ఉన్న సమయంలో పెద్దపల్లిలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఇలాంటి నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఇచ్చిన హామిలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుడి బిడ్డగా ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించాలని ప్రజలను కొప్పుల ఈశ్వర్ కోరారు.

# శంకరపట్నంలో మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే

శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 27(అక్షరం న్యూస్ )

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మార్నింగ్ వాక్ తో ప్రజలతో ముచ్చటించారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచాలా రాజేందర్రావును భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఐకెపి సెంటర్లను సందర్శించి రైతులతో మాట్లాడారు.తరుగు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల సంతోష్,మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇసాముద్దీన్,కుంట తిరుపతిరెడ్డి, నాంపల్లి తిరుపతి,పెంట సాంబయ్య,అన్నాడి తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# 24వ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

- జెండా ఆవిష్కరించి ఎన్నికల ప్రచారం చేపట్టిన టేస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు
- కారుగుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటి ప్రచారం



రాజన్న సిరిసిల్ల /గంభీరావుపేట/ఏప్రిల్ 27(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా టెస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పార్టీ జెండా ఆవిష్కరించారు అనంతరం కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా టెస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు బోయినపల్లి వినోద్ కుమార్ పార్లమెంట్ లో తెలంగాణ సమస్యలపై గళమెత్తే ఏకైక వ్యక్తి వినోద్ కుమార్ అని అన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ సిరిసిల్ల నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయలేదు బండి సంజయ్ ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. కాంగ్రెస్

ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని తెలిపారు పార్లమెంట్ ఎన్నికల్లో. కారు గుర్తుకు ఓటేసి బోయిన్పల్లి వినోద్ కుమార్ ను బారి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ మండల ప్రజా ప్రతినిధులు పార్టి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# బీజేపీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయం : తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్ : రాజేంద్ర నగర్ నియోజక వర్గంలో బీజేపీ పార్టీకి భారీ మెజారిటీ ఖాయమని నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలీపురం, సాయిబాబానగర్, బాబుల్ రెడ్డి నగర్ లలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన హ్యాక్‌ఎక్సిలరేట్ 2024 హ్యాక్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్ : మైక్రోసాఫ్ట్–బైట్‌ఎక్స్‌ఎల్ నేతృత్వంలోని హ్యాక్‌ఎక్సిలరేట్ 2024 చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శనివారంతో ముగిసింది. దేశవ్యాప్తంగా 2000 మందికి పైగా ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు సిబిఐటి లో జరిగిన జాతీయ స్థాయి హ్యాకథాన్ ఇన్నోవేషన్ మరియు సమస్య పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్నారు. మైక్రోసాఫ్ట్–బైట్‌ఎక్స్‌ఎల్ నేతృత్వంలోని రెండు రోజుల హ్యాకథాన్ 'హ్యాక్‌ఎక్సిలరేట్ 2024' విజేత జట్ల ప్రకటనతో ముగిసింది. మొదటి బహుమతి రూ. 1,50,000 నగదును అనురాగ్ యూనివర్సిటీకి చెందిన 'కోడ్ సారథి ఏఐ' టీమ్ సొంతం చేసుకుంది. చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన 'ఫస్ట్ ప్రైజ్ విన్నర్స్' బృందం %=о%.75,000 విలువైన 2 వ బహుమతిని అందుకుంది. మహారాష్ట్రకు చెందిన ఎన్. కె. ఆర్కిడ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన టీమ్ టెక్–ఏఐ రూ. 50,000 విలువైన 3 వ బహుమతిని అందుకుంది. వారి అసాధారణ పనితీరు కారణంగా సివిఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి 101 జట్టుకు ప్రత్యేక ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ ఈవెంట్ కోసం దేశవ్యాప్తంగా 139 కి పైగా జట్లు నమోదు చేసుకున్నాయి, కానీ 50 జట్లు మాత్రమే హ్యాకథాన్ ఛాలెంజ్ కోసం ఎంపిక చేయబడ్డాయి. ఏప్రిల్ 26న ప్రారంభించిన రెండు రోజుల హ్యాకథాన్ సృజనాత్మకతను ప్రేరేపించడం, విద్యార్థులను పరిశ్రమకు సిద్ధంగా ఉంచే ప్రయత్నంలో కృతిమ మేధస్సు ద్వారా సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. వినూత్న ఆలోచన ద్వారా ఇంజనీరింగ్ విద్య మరియు ఐటి నైపుణ్యాన్ని విప్లవాత్మకంగా మార్చడం మరియు వినూత్న సమస్య పరిష్కారాన్ని తెరపైకి తీసుకురావడం వంటి కార్యక్రమంగా ఈ కార్యక్రమం అభివర్ణించబడింది. గౌరవ అతిథులుగా మైక్రోసాఫ్ట్ సాఫ్ట్వేర్ కన్సల్టెంట్ ఆదిత్య సలాడి, బైట్‌ఎక్స్‌ఎల్ సిఎస్ఓ మరియు సహ వ్యవస్థాపకుడు చరణ్ తాడేపల్లి, చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సిబిఐటి) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సివి నరసింహులు, సిబిఐటి కెరీర్ డెవలప్మెంట్ కౌన్సిల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ఎల్ఎన్ రెడ్డి, సిబిఐటి అకాడెమిక్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుశాంత్ బాబు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- ఇందుర్తి రోడ్డుకు 39కోట్లు మంజూరు..
- 12వేల కోట్లతో పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులు...
- కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకటై బిజెపిని ఓడించేందుకు కుట్రలు...
- విలేకరుల సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్/చిగురుమామిడి ఏప్రిల్ 27(అక్షరం న్యూస్)

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 12వేల కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులు చేశామని, మరోసారి కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని, సుందరగిరి, గాగిరెడ్డి పల్లె, కొండాపూర్ పలు గ్రామాల్లో రెండో విడత గడపగడపకు ప్రచారంలో భాగంగా బూత్ అధ్యక్షులతో సమావేశం అయిన అనంతరం గాగిరెడ్డిపల్లిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఎంపీ బండి సంజయ్ కుమార్ పై అర్థం పర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదని వారు తెలిపారు. కరీంనగర్ ప్రజలు తిరస్కరిస్తే హుస్నాబాద్ లో పోటీ చేసి అదృష్టంతో గెలుపొందిన మంత్రి పొన్న ప్రభాకర్ తన స్థాయిని హోదాను మరిచి ఎంపీ బండి సంజయ్ కుమార్ పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా మరోసారి మోడీ ప్రధానమంత్రి కావాలని, కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలుపొందాలని ప్రజలంతా ఎంతో ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. ఒక్కరోజు సెలవు పెట్టకుండా నిరంతరం దేశ ప్రజల కోసం పరితపిస్తున్న ఏకైక వ్యక్తి ప్రధానమంత్రి మోడీ అని గుర్తు చేశారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ఒకటి బండి సంజయ్ ని ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారని, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ మరోసారి గెలిస్తే రాజీనామాకు,రాజకీయ సన్యాసానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్ధమా అని జిల్లా అధ్యక్షుడు సవాల్ విసిరారు. బండి సంజయ్ గెలుపు కోసం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 2వేల ఒక్క వంద 89బూతులలో రెండో విడత ప్రచారంను 28న గడపగడపకు ప్రచారం చేయనున్నట్లు చెప్పారు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దల కాలంగా ఎన్నో ఇబ్బందులు పడుతూ ఎదురుచూస్తున్న ఇందుర్తి టు హుస్నాబాద్,ఇందుర్తి టు సుందరగిరి గ్రామాల డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎంపీ బండి సంజయ్ కుమార్ పై విమర్శలు చేయడం దారుణం అన్నారు. రోడ్డు కాంట్రాక్టర్ పలు కారణాలతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంపీపై నిందలు వేయడం సరికాదన్నారు. వారం రోజుల్లో కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకపోతే ప్రజలతో కలిసి రోడ్డు ఎక్కుతామని హెచ్చరించారు. ప్రతిపక్షాల బెదిరింపుల వల్లే వల్లే రోడ్డు పనులు నిలిచిపోయినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నట్లుగా చెప్పారు. దేశంలో బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని కొంతమంది అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారని రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు. భారత రాజ్యాంగము అవసరాలకు అనుగుణంగా 190సార్లు మార్చబడిందని, రాజ్యాంగని మొత్తమే మారుస్తారంటూ బిజెపి పై అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన అభివృద్ధి చెప్పుకోలేక, అమలు చేయలేని హామీలను ఇస్తూ మోసపూరిత వాగ్దానాలను చేస్తూ ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం మారుస్తారు అంటూ చేస్తున్న విమర్శలపై ఏదైనా చౌరస్తాలో చర్చకు బిజెపి నాయకులు సిద్ధంగా ఉన్నారని రాంగోపాల్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళి మనోహర్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు,కంది శంకర్,పదాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు బొమ్మగాని మధు గౌడ్,గునుకుల మధుసూదన్ రెడ్డి,కున పోచయ్య,బొమ్మగొని మధుసూదన్,నిమ్మ రమాకాంత్ , ఆరేళ్ల శ్రీనివాస్,మామిడి రమేష్,ఆరేళ్ల శ్రీనివాస్, తుల్లైలా వెంకటేష్,సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, బరిగేలా శ్రీనివాస్,రాజశేఖర్,అందే బాలయ్య,కొంకటి లక్షమన్, తదితరులు ఉన్నారు.

# నేత కార్మికులకు చేతులెత్తి దండం పెడుతున్న.. ఆత్మహత్యలు చేసుకోవద్దు


- ఆత్మహత్యలు పరిష్కారం కాదు
- అధైర్య పడవద్దు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది
- బిఆర్ఎస్ బిజెపి శవ రాజకీయాలు చేస్తున్నాయి
- గత ప్రభుత్వాల విధానాల వల్లే ఆత్మహత్యలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్): గత ప్రభుత్వాల విధానాల వల్లే నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇప్పుడు బిఆర్ఎస్ బిజెపి పార్టీలు శవ రాజకీయాలు చేస్తున్నాయని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సిరిసిల్ల విలేకరుల సమావేశంలో ఆరోపించారు. సిరిసిల్లలో ఇటీవల నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భంగా నేతన్న బాధిత కుటుంబాలను పరామర్శించి ఆత్మహత్యలు చేసుకోవడం పరిష్కారం ఆకాదని కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గత పది సంవత్సరాలలో ఎమ్మెల్యే కేటీఆర్, ఎంపీ బండి సంజయ్ పద్మశాలి నేత కార్మికులకు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. సిరిసిల్లలో వేల పవర్ లూమ్స్ ఉన్న నేత కార్మికులకు కేంద్ర బిజెపి, గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు శాశ్వతమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని కెసిఆర్, కేటీఆర్ రాజకీయంగా వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను మేము తీరుస్తున్నామని అన్నారు. బిజెపి ప్రభుత్వం చేనేత బట్టల పై 12 శాతం జీఎస్టీ విధించడం దురదృష్టకరమని అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికలు అయిన తర్వాత పద్మశాలి నేతన్నలు ఊహించిన దానికన్నా ఎక్కువగా శాశ్వతమైన పని కల్పించే విధంగా రూపకల్పన చేస్తామని అన్నారు. నేతన్నలకు చేతులు జోడించి దండం పెడుతున్న తొందరపడి ఆత్మహత్యలు చేసుకోవద్దని అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆత్మహత్యలు వద్దు బతకడం ముద్దని నేతన్నలకు భరోసా కల్పించామని అన్నారు. మనము ఎప్పుడైనా రాజకీయాలు చేసుకోవచ్చు నేతన్న కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని బిఆర్ఎస్ బిజెపి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపా దాస్ మున్షి, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌదరి, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, చొప్పదండి ప్రకాష్, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, ఆకునూరి బాలరాజు, నాగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యువత మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు : బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్ : దేశంలోని కోట్లాది మంది యువతీ యువకులంతా నరేంద్ర మోడీ నాయకత్వానికి జై కొడుతున్నారని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శంషాబాద్ లోని వైఎన్ఆర్ గార్డెన్స్ లో జరిగిన భారతీయ జనతా పార్టీ యువ మోర్చా యువ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఎంతోమంది యువతీ, యువకులకు ఉపాధి మార్గాలు చూపిందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు, ముద్రా లోన్స్ ద్వారా స్వయం ఉపాధి శక్తిని పెంపొందించిందన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల యువతకు మార్గ నిర్దేశం చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని చెప్పారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోడీ సర్కారును ఆ బాసు పాలు చేసేందుకు ప్రతిపక్ష పార్టీలు ఎన్నో కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మోడీ వెంట యువత నిలబడాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మతతత్వ రాజకీయాలు చేస్తూ బిజెపిపై తప్పుడు ఆరోపణలు చేస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజలందరినీ కేంద్ర ప్రభుత్వం సమానంగా చూసిందని ఆయన చెప్పారు. దేశంలో ముస్లిం మైనారిటీలను ఆదుకున్న ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి గణేష్,




కార్యవర్గ సభ్యులు ప్రేమ్ రాజ్, జంగయ్య యాదవ్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల అధ్యక్షులు తరుణ్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు నందకిషోర్, వంశీ యాదవ్, రాహుల్ రెడ్డి, శివ తో పాటు పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలకు నిర్వహించని చొప్పదండి బీఆర్ఎస్ నాయకులు

- ఆవిర్భావ వేడుకలు జరుపని
- చొప్పదండి పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులు




చొప్పదండి / కరీంనగర్,ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు చొప్పదండి లో నిర్వహించలేదు. పార్టీ స్థాపించిన తర్వాత ప్రతీ సంవత్సరము ఏప్రిల్ 27 నాడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే పార్టీ ఆవిర్భావ వేడుకలను చొప్పదండి లో నిర్వహించకపోవటం శోచనీయం. మరి ఆవిర్భావ వేడుకలను కరీంనగర్ జిల్లా కేంద్రము లో నిర్వహించిన కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అదే చొప్పదండి లో మాత్రం చొప్పదండి బీఆర్ఎస్ నాయకులు చొప్పదండి లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించకపోవటము ఏమిటని బీఆర్ఎస్ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

అధికారం లేకపోయినంత మాత్రాన పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించకపోవటం ఎంతవరకు సమంజసం అని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అనుకుంటున్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారం లో బిజీ గా ఉండటం వలన నిర్వహించలేకపోయారా లేక వేడుకలు నిర్వహించమని పార్టీ నుంచి ఆదేశాలు ఏమి రాక నిర్వహించలేదా లేక అధికారం లో లేము కాబట్టి మనకెందుకులే వేడుకలు నిర్వహించటం అని అనుకున్నార అని కార్యకర్తలు, ప్రజలు చర్చించుకున్నారు.

## మోదీతోనే దేశాభివృద్ధి బండితోనే కరీంనగర్ పార్లమెంట్ కు సంక్షేమ ఫలాలు




కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి

కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 27(అక్షరం న్యూస్)భారత దేశ ప్రధానిగా మోడీ ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా బండి సంజయ్ కుమార్ తోనే పార్లమెంట్ నియోజకవర్గానికి సంక్షేమ ఫలాలు అందుతాయని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి అన్నారు. బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో శనివారం శక్తికేంద్రాల ఇంఛార్జ్జిలు బూత్ అధ్యక్షులతో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ విజయమే లక్ష్యంగా రేపటి నుండి మే 13,వరకు జరిగే ప్రచార కార్యక్రమాల షెడ్యూల్ రూపకల్పనను కార్యకర్తలకు నిర్దేశించారు దేశానికి మోదీ కరీంనగర్ బండి ఎంత అవసరమో ప్రజలకు ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్, శక్తికేంద్రాల ఇంఛార్జ్జిలు రామంచ రాంచంద్రరెడ్డి, కక్కర్ల దామోదర్ గౌడ్, ఎర్రవెల్లి హరిదాస్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి,చేను తిరుపతి, గాజుల వేంకటేశ్వర్లు, దావా శేఖర్, కంది సత్యనారాయణ రెడ్డి, కెడికే కిష్టారెడ్డి,మామిడి కరుణాకర్ గౌడ్, సహ ఇంఛార్జ్జిలు ఖమ్మం సతీష్, సామల గిరిధర్, దాసరి వెంకటేష్, బూత్ అధ్యక్షులు కోఆర్డినెటర్స్ కొండేటి నగేష్, పొన్నాల సాగర్, అందవేని రాములు, ఇట్టిరెడ్డి అమర్ రెడ్డి, బత్తిని రమేష్, అన్నాడి మధుసూదన్ రెడ్డి, గొర్ల వెంకటస్వామి, జాగిరి పర్షరాములు, కోనేటి సతీష్, బొమ్మగాని రంజిత్, మారుపాక రాజు, పిడిశెట్టి తిరుపతి, దానవేని రమేష్, గుంటి బాలయ్య, తుపాకుల శివాజీ, పిల్లి ప్రకాష్, నాగవెల్లి వెంకటేష్, ద్యాగల శేఖర్, బొమ్మడవేని రాజు, గొంటి తిరుపతి, జేరుపోతుల సంజీవ్, గువ్వాడి రవీందర్, గూడూరు కుమారస్వామి, బండారు నరేష్, ఎడమల రాజు, కందుకూరి రాములు, మామిడి కుమార్, తాటిపాముల తిరుపతి, రంగు అశోక్, గంగాడి అనిల్ రెడ్డి, తదితరులున్నారు.

## బీఎస్పీ గంగాధర మండల అధ్యక్షుడు పొత్తూరి సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కాంగ్రెస్ లో చేరిన బీఎస్పీ, బీఆర్ఎస్ నాయకులు**



చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్ )

శనివారం రోజు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సమక్షంలో గంగాధర మండల బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు పొత్తూరు సురేష్,ఆయన సహచరులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు.ఇట్టి చేరికల అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు కురికాల సెట్టర్ అధ్యక్షుడు ద్యావ సురేష్, ద్యావ శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు శనిగరపు కిషన్,అలువల రాజేశం,గర్శకుర్తి మండల సాధన సమితి సభ్యులు అలువల భూమయ్య, గర్శకుర్తి మండల సాధన సమితి సభ్యులు చిందం మురళి, గర్శకుర్తి మండల సాధన సమితి సభ్యులు రేణిగుంట పెంటయ్య,గర్శకుర్తి మండల సాధన సమితి సభ్యులు కొలేపాక అజయ్ కుమార్, సింగారపు వంశీ, కొలేపాక ఉదయ్, కొలేపాక రాజశేఖర్,కలిపాక అక్షయ్, శివరాత్రి వేణు, దీకొండ శ్రీనివాస్, మొదలైన వారు వున్నారు.

# అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

- రాష్ట్రంలో కరెంటు కోతలు 225 మంది రైతులు మృతి.
- ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితాయి కాళ్లు తంగేళ్లు దాటవు.
- 100 హామీలు ఇచ్చిన ప్రధాని మోడీ ఒక్కటికూడాఅమలుకునోచుకోలేదు.
- బిజెపిని గెలిపిస్తే రైతు వ్యవసాయ బోర్ మోటర్లకు మీటర్లు.
- నాగర్ కర్నూల్ అభివృద్ధికి టిఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ ను ఎంపీగా గెలిపించండి .
- అభివృద్ధికి పట్టం కట్టండి. నాగర్ కర్నూల్ రోడ్డు షో లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు.



నాగర్ కర్నూల్ / ఏప్రిల్ 27 / అక్షరం న్యూస్ : -

అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఐదు నెలలు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విమర్శించారు.

శనివారం టిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడి నేటికీ 23 సంవత్సరాలు అయిందని రాష్ట్ర సాధన కోసం ఎంతో ఉధృతమైన పోరాటాలు నిర్వహించి ప్రాణాలను సైతం లెక్కించకుండా పోరాటాలు నిర్వహిస్తే తప్ప రాష్ట్ర సాధన సాధ్యం కాలేదని తాను మహాబూబ్నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడడం జరిగిందని 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారి సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన తెలిపారు 50 సంవత్సరాల కాంగ్రెస్ టీడీపీ పనుల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా మంజూరు కాలేదని టిఆర్ఎస్ పాలనలో ఐదు మెడికల్ కాలేజీలు మంజూరు కావడం జరిగిందని ఆయన తెలిపారు తాను ముఖ్యమంత్రి ఉన్నప్పుడు హైదరాబాదు నుండి గద్వాల వరకు పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు అందరితో కలిసి బస్సులో ప్రయాణించడం జరిగిందని ఆ సందర్భంగా పాలమూరు జిల్లాలో శశశ్యామలంగా విరాజిల్లుతున్న వరి పంటలు వరి కోత పనులు పచ్చని పొలాలు చూసి నా మనసు ఎంతో పులకరించిందని ఆయన తెలిపారు ఐదు ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో మళ్లీ తాగునీటి కోసం మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసుకునే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించిన ఘనత వి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉందని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు అమలుకునోదుకొని హామీలతో కేవలం ఒకటిన్నర శాతం ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏవో కామిని అమలుపరచలేదని రైతుబంధు నేటికి రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ అందలేదని మహిళలకు ఇస్తామని చెప్పిన 2,500 అమలుకు నోచుకోలేదని రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఏమైందని కళ్యాణ లక్ష్మి తులం తులం బంగారం ఏదని విద్యార్థులకు స్కూటీలు ఎక్కడిని రైతులు పండించిన పంటలకు 500 బోనస్ ఇవ్వకపోగా పండించిన ధాన్యం అకాల వర్షాలకు నష్టం అవుతున్న పట్టించుకునే నాథుడు లేదని ఆయన విమర్శించారు రాష్ట్రంలో నేటికీ 225 మంది రైతులు మృతి చెందారని ఆయన తెలిపారు రాష్ట్రం ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్న కాళ్లు తంగేళ్లు దాటినలేదని ఆయన ఏద్దేవ చేశారు ప్రజల సమస్యల పరిష్కారానికి పాలకులపై యుద్ధం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని మీరందరూ మద్దతునిస్తే నేను మరోసారి యుద్ధం చేస్తానని నాగర్కర్నూల్ ఎంపీగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నాగర్కర్నూల్ ను అభివృద్ధి చేసి ప్రపంచ చిత్రపటంలో నిలబెట్టే సత్తా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉందని ఆయన అన్నారు యువత భవిష్యత్తు కోసం ఒక్కసారి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు మోడీ ఇచ్చిన 100 హామీలలో ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని విపరీతంగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సామాన్య ప్రజలకు మోయలేని పెనుబారంగా మారిందని దళితుల బతుకులు పేద వర్గాల ప్రజలు బతుకులు అగమ్య గోచరంగా మిగిలాయని ఆయన తెలిపారు మన ప్రాంత అభివృద్ధి మన అభివృద్ధి గూర్చి ఆలోచించని బిజెపి పార్టీకి ఓటు ఎందుకు చేయాలని ఆయన ప్రశ్నించారు ఈ ప్రాంతంలో సాగునీటి తగునీటి సమస్య పరిష్కారం కోసం పాలమూరు ఎత్తిపోతల పథకానికి 25 వేల కోట్లు మంజూరు చేసి జాతీయ హోదా ఇవ్వాలని దేశ ప్రధానమంత్రికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసి ఎన్నో లేఖలు రాసిన ఆయన లోపల చలనం లేదని తీరా రైతులు వ్యవసాయ భోర్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి తీసుకొచ్చారని నేను ససేమిరా వ్యవసాయ బోర్ల కు మీటర్లు పెట్టనని తెగే చెప్పానని చెప్పానని మళ్లీ బిజెపికి ఓటు వేసి గెలిపిస్తే నేను మీటర్లు పెట్టడం ఖాయం అని ఆయన అన్నారు యువత భవిష్యత్తు గురించి ఆలోచించాలని ఉన్మాదం ఉచ్చులో పడి భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు ఆయన వెంట రోడ్డు షోలో బిఆర్ఎస్ ఎం పి అభ్యర్థి డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యేలు విజయుడు కృష్ణమోహన్ రెడ్డి మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి గువ్వల బాలరాజు జైపాల్ యాదవ్ హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ ఎంపీ స్థానం 100% గెలిచి తీరుతాం



-వినోద్ కుమార్ గెలుపు తెలంగాణ రాష్ట్రానికి అత్యంత అవసరం

- బీఆర్ఎస్ నాయకుడు బంధారపు అజయ్ కుమార్ గౌడ్

చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్ )

పార్లమెంట్లో ప్రశ్నించే గొంతు వినోద్ కుమార్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని,గ్రామీణ ప్రాంత ప్రజలు వినోద్ కుమార్ కే మా మద్దతు అంటున్నారని,ఈ రాష్ట్రంలో గులాబీ జెండాను కాపాడుకుంటాం అన్ని వర్గాల ప్రజలు అంటున్నారని దేశాయిపేట ఎంపీ ఎన్నికల ఇంచార్జ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ అన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశాయి పేట గ్రామంలో అజయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి జెండాను ఎగరవేసినారు.అనంతరం గ్రామంలో ప్రజలకు సీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కెసిఆర్ నాయకత్వం ఈ రాష్ట్రానికి కచ్చితంగా అవసరమని, పార్లమెంట్లో ప్రశ్నించే గొంతు వినోద్ కుమార్ ఉంటేనే సాధ్యమని వినోద్ కుమార్ గెలుపు ఈ రాష్ట్రానికి అవసరమని వినోద్ కుమార్ ను గెలిపించాలని కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేసినారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుంట రవి, చంటిబాబు మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ సుద్దాల శ్రీనివాస్, దుబ్బాక మల్లేశం,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంగ స్వామి, గొడుగు అంజి,పులిపాక అజయ్, రవి,తిరుపతి రెడ్డి లచ్చయ్య పాల్గొన్నారు

## కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి : పెద్దపల్లి కిషన్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్ : చెయ్యి చెయ్యి కలుపుదాం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి ని గెలిపిద్దాం అని రంగారెడ్డి జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపల్లి కిషన్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు ప్రజలందరికీ అందే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని వివరించారు. బీజేపీ, బీఆర్ ఎస్ పార్టీలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను పక్కా అమలు చేస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు ఉంటుందన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చెసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది రాష్ట్రంలో అధికారంలో ఉందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే కేంద్ర సహకారం రాష్ట్రానికి మెండుగా ఉంటుందని అన్నారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి ని గెలిపించుకున్నట్లయితే కేంద్రం నుంచి అత్యధిక నిధులు తెచ్చుకొని నియోజకవర్గాన్ని త్వరితగతిన సమగ్రాభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు.

## తనిఖీలలో జప్తు చేసిన 23 లక్షల 61 వేల 530 రూపాయల్లో 3 లక్షల 14 వేల 490 రూపాయలు విడుదల

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -27 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లా పరిధిలో తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన 23 లక్షల 61 వేల 530 రూపాయల్లో, 13 లక్షల 14 వేల 490 రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 23 లక్షల 61 వేల 530 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి,13 లక్షల 14 వేల 490 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 10 లక్షల 47 వేల 40 రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని, సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు పదిహేడు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 87 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## చేవెళ్ల పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం : నాగేష్ యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని లక్ష మెజారిటీ తో గెలిపించుకుంటామని వట్టి నాగులపల్లి మాజీ ఎంపీటీసీ నాగేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కోసం గతంలో ఇద్దరు వ్యక్తులు కూడా బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటి చేసి గెలిచిన వారే అని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీల అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమేలక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అన్నారు.చేవెళ్ల అంటేనే బి ఆర్ ఎస్ పార్టీ అని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే : మైలారం ప్రదీప్‌కుమార్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రతేక్య రాష్ట్ర ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఆరు నెలలు గడవకుండానే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. మరికొద్ది రోజుల్లోనే మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురాబోతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

# ఈ లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ ఎస్ కారు..తుక్కు తుక్కే..





- **రఘురాం రెడ్డి కి భారీ విజయాన్ని అందిద్దాం ..**
- **అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పునరావృతం అవుతాయి..**
- **కొత్తగూడెం నియోజకవర్గ సమావేశంలో మంత్రి పొంగులేటి**

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం: ఈ లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు తుక్కు తుక్కు కానుందని, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి కేవలం కొత్తగూడెం నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల మెజారిటీ అందిద్దామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

శనివారం రాత్రి కొత్తగూడెంలో నిర్వహించిన కాంగ్రెస్ నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ మాయమాటలు నమ్మి వివిధ పార్టీల నుంచి బీ ఆర్ఎస్లో చేరి అక్కడ ఇమడలేక కాంగ్రెస్లో చేరిన వారందరికీ శిరస్సు వంచి ఆహ్వానం పలుకుతున్నా అని.. అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన కాంగ్రెస్ అనుకూల ఫలితాలే.. లోక్ సభ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలకులకు గత పది సంవత్సరాల్లో ప్రజలు గుర్తు రాలేదని, వారి ప్రభుత్వం పడిపోయాకనే జనం ద్యాస మొదలైందా అని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. రైతుల రుణమాఫీ గురించి మాట్లాడే నైతికత బీఆర్ ఎస్ కు లేదని, కొత్త ప్రభుత్వాన్ని విమర్శించడానికి కనీసం సిగ్గుండాలి అన్నారు. గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణ జరుగుతుందని..గుణపాఠం తప్పదని తెలిపారు. మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే బీ జే పీ నీ నమ్మొద్దని అన్నారు. బీ ఆర్ఎస్, బీ జే పీ రెండూ ఒకటే అని విమర్శించారు.

**నన్ను ఆశీర్వదించండి..: రఘురాం రెడ్డి**

ప్రజా సేవ కోసం, సోనియమ్మ పిలుపుతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా అని.. ప్రజలంతా ఆశీర్వదించాలని కాంగ్రెస్ లోక్ సభ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి అన్నారు. దేశ సమైక్యత కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కర్త తుళ్లూరి బ్రహ్మయ్య, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, తోట దేవి ప్రసన్న, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, సీ పీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య,సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీ పీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, పెద్దబాబు, చీకటి కార్తీక్, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, ఐ ఎన్ టీ యు సీ నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, ఎండీ.రజాక్, విప్లవ రెడ్డి, టీజేఎస్ నాయకులు రామనాథం, సుందర్లాల్, కోరిస్ బాల ప్రసాద్, వెంకటేష్ రియాజ్ , అహ్మద్, కనకరాజు అమ్ములు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ

- **కార్మిక చట్టాల పునరుద్ధరణకై బిజెపిని ఓడిద్దాం**
- **138 మేడే ను జయప్రదం చేయండి**
- **ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య**

కరీంనగర్, శంకరపట్నం ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎఐటియుసి నాయకులు 138మేడే వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ..... ఎన్నో త్యాగాలు,పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.అమెరికా నగరం హే మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు,వారి గుండాలు,పోలీసులు జరిపిన తుపాకుల కాలుపులో చనిపోయిన వారి రక్తం తలసి ఎగిరిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు.75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పౌర ప్రజాసౌమ్య పాలన




అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందని కార్మిక వర్గం దిశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదాలకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చిందని అన్నారు. పెన్షన్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.సివిల్ సప్లై హమాలి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎగుమతి-దిగుమతి రేట్లు క్వింటాలకు రూ.40/- పెంచాలని, హమాలి, ఆటో, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల చెల్లించాలని ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని,సింగరేణి కాంటాక్ట్ కార్మికులను ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను పర్మనెంట్ చేయాలని సింగరేణిలో గుర్తింపు పత్రం ఇవ్వాలని,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ ఉద్యోగుల సిసిఎస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం కార్మికులకు 26,000 కనీస వేతనం చెల్లించాలని తగ్గించాలని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని బ్యాంకులను కుదించారదని, గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని,అన్ని రకాల కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మేడే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల సహాయ కార్యదర్శి కన్నం సదానందం, ఉపాధ్యక్షుడు తాడవేని రవి, దొమ్మేటి వెంకటస్వామి, బొజ్జ సంపత్, మేకల రవి చిట్యాల బిక్షపతి, ఏం డి అలీ, పెయింటర్ సంఘం వెంకన్న, ఆటో యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి

క్లస్టర్ ఇంచార్జ్ కొడి దేటి శంకర్

జనగామ జిల్లా/ రఘునాధ పల్లి /(అక్షర%శీ%న్యూస్ )ఏప్రిల్ 27 :

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడి యం శ్రీహరి వెంటనే తన పదవి వెంటనే రాజీనామా చేయాలని బిఆర్ఎస్ మండల క్లస్టర్ ఇన్చార్జ్ కొడిదేటి శంకర్ అన్నారు, జనగామ శాసన సభ్యులు డాక్టర్ పల్ల రాజేశ్వర్రెడ్డి ఆదేశానుసారము

రఘునాథపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆదేశాల మేరకు శనివారం

మండేలాగూడెం, ఖిలా షాపూర్, జాపరగూడెంగ్రామాలను సందర్శించిపార్టీ బూత్ కమిటీల నియామకం, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బస్సు యాత్రకి కార్యకర్తల సమీకరణ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా

క్లస్టర్ ఇంచార్జ్ కొడిదేటి శంకర్ మాట్లాడుతూరానున్న పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎ స్ పార్టీని గెలిపించుకోవాలని కడియం శ్రీహరి చేసిన మోసాన్ని గ్రామ ప్రజలందరికీ తెలియజేయాలని. కడియం శ్రీహరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుంటే గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు, కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలతో తెలంగాణ ప్రజలందరినీ మోసం చేశారని తెలంగాణ రైతులను మోసం చేశారని.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ను చిత్తుగా ఓడించాలని కోరారు.. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు



ఈ కార్యక్రమంలో గ్రామ ఇంచార్జ్ ముసిపట్ల రాజు, మండల్ పార్టీ కోఆర్డినేటర్ జాఫర్ గూడెం గ్రామ పార్టీ ఇంచార్జ్ తిప్పారపు రమ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతల బాలకృష్ణ, కావటి యాదగిరి నక్క శ్రీహరి ఎండి గౌస్, బైరగోని శ్రీనివాస్, తోకల వెంకటయ్య,శాగా కుమార్ గ్రామ పార్టీ యువకులు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## బీజేఎంసీ గంధంగూడలో కొత్తచెరువును కాపాడాలి : దుడ్డు ఆకాష్, భోగాల శ్రీకాంత్‌లు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 66 లో గల కొత్తచెరువుని కబ్జా గురవుతుందని, చెరువును కాపాడాలని గండిపేట్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుడ్డు ఆకాష్, భోగాల శ్రీకాంత్‌లు కోరారు. ఈ మేరకు శనివారం తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కొత్తచెరువు 4 ఎకరాల 16 గుంటలు ఉండగా ప్రస్తుతం రెండు ఎకరాలు కూడా లేవన్నారు. కావున రెవెన్యూ విభాగం దృష్టి సారించి చెరువును కాపాడాలని కోరారు. ఈ మేరకు తహశీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రపాల్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ సీనియర్ నాయకులు ఇంద్రపాల్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ కలుపుకొని పోతుందని వివరించారు.

## మైనార్టీలకు అండగా బీఆర్ఎస్ : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారతీయ రాష్ట్ర సమితికి భారీ మెజారిటీ ఖాయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మైనార్టీ మహిళల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం 2000 మంది మహిళలతో మైలార్దేవ్ పల్లి డివిజన్ దుర్గా ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ హెూం శాఖ మంత్రి మహమ్మద్ అలీ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల పుట్టం పురుషోత్తం తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు మోసపూరిత హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, ఆరు గ్యారెంటీలు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసం ప్రజలు గుర్తించారని పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహ్మద్ అలీ, మైలార్ దేవ్ పల్లి యూత్ అధ్యక్షులు రఘు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సప్లమెంటరీ పరీక్షల రుసుము స్వీకారణ ప్రారంభం



మద్నూర్ /ఏప్రిల్ 27(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

ఇంటర్ 2024 వార్షిక పరీక్షలు ఫెలైన విద్యార్థులు, విద్యార్థినీయులు పరీక్ష రుసుము చెల్లించి పరీక్షలకు సిద్ధం కావాలని ప్రిన్సిపాల్ హైగ్రీవ్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఇంటర్ బోర్డు నిర్ణయించిన ఫిజు మాత్రం చెల్లించడానికి తేది మే 02 వరకు అవకాశం కలదని తెలిపారు. మే 02 తరువాత పరీక్ష రుసుము తో పాటు అదనపు రుసుము (లెట్ ) ఫీస్ ద్వారా పరీక్ష రుసుముతో కాలేజీలో వచ్చి కట్టుకోవాలని తెలిపారు. సప్లమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించి పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. ప్రశాంతమైనా వాతావరణం లో పరీక్షలు రాసి ఉత్తిర్ణత సాధించాలని కోరారు. ఫెయిల్ ఐనం అని మనసులో బాధ పెట్టకుండా ఇష్టం, పట్టుదల, శ్రమతో మంచి మార్కులతో ఉత్తిర్ణత సాదించుతామణి పట్టుదల, ఆత్మవిశ్వసం పెంపోదించుకోవాలని తెలిపారు.

# లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం విస్తృత తనిఖీలు...

శుక్రవారం ఒకరోజే 24 లక్షల నగదు,
20 బంగారు ఆభరణాలు, అక్రమ మద్యం సీజ్..

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం పోలీస్ యంత్రాంగం కమిషనరేట్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. శుక్రవారం ఒక్కరోజే 24 లక్షలు నగదు, 20 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు ,18 వేల రూపాయల విలువ చేసే అక్రమ మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి గురువారం వరకు %ూాు ఃడ%పోలీస్ రూ,,1,00,59,130/- సీజ్ చేశాయని, %ఖీూ%, పోలీస్ %ఃడ% ఎక్సైజ్ శాఖ 46,36,883/- రూపాయల అక్రమ మద్యాన్ని, అదేవిధంగా 11,47,000/- లక్షల విలువ చేసే 44 కేజీల గంజాయి పోలీస్ %ఃడ% ఎక్సైజ్ శాఖల తనిఖీలలో సీజ్ చేసినట్లు తెలిపారు. రెండు రోజులుగా తనిఖీలు మరింత ముమ్మరంగా చేస్తున్నామని,ఇందుకోసం ఏసీపీల పర్యవేక్షణలో సిఐలు, ఎస్సైలు ఆధ్వర్యంలో 200 మంది పోలీస్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.



ఎన్నికల్లో నగదు, మాధకద్రవ్యాలు, మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు 21 స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, 22 ఫ్లైయింగ్ స్క్వార్డ్ టీమ్స్, సరిహద్దు చెక్ పోస్టులు, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 %ఇ%7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి అన్ని మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. సరిహద్దుతో పాటు నగరంలో రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగాసరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి, సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు.

# అసెంబ్లీ సిగ్మెంట్ల ఇవిఎం స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలి...

పార్లమెంటు నియోజకవర్గం
సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)

అసెంబ్లీ సెగ్మెంట్ల ఇవిఎం స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే అన్నారు. శనివారం ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి వైరా, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల ఇవిఎం స్ట్రాంగ్ రూం లను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూం ల వద్ద నిరంతరం అప్రమత్తంగా వుంటూ, నిఘా ఉంచాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూం చుట్టూ పహారా కాయాలన్నారు. అధికారులు ప్రతిరోజు స్ట్రాంగ్ రూం ల సందర్శన చేయాలన్నారు. పర్యటనలో వారు సత్తుపల్లి మండలం కిష్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీలు చేశారు. ఓటరు జాబితా పోలింగ్ కేంద్రంలో ప్రదర్శించాలన్నారు. అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఓటరు స్లిప్పులు బల్క్ గా ఇవ్వకూడదని, ఇంటింటికీ తిరిగి అందజేయాలని అన్నారు. ఓటర్లకు ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ, సి-విజిల్ గురించి



అవగాహన కల్పించి, యాప్ ను డౌన్లోడ్ చేయించాలన్నారు. అనంతరం సత్తుపల్లి మండలం బి. గంగారం గ్రామంలో మేడిశెట్టివారిపాలెం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ తనిఖీ చేశారు. వాహన తనిఖీ రిజిష్టరు పరిశీలించారు. ప్రభుత్వ వాహనాలు, రాజకీయ పార్టీల వాహనాలు, అన్ని రకాల వాహనాల తనిఖీలు చేయాలన్నారు. సీజర్లపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఏసీపీ లు రఘు, యం.ఏ రహిమాన్ ఆర్ అండ్ బి ఇఇ హేమలత, ఆర్డబ్ల్యూఎస్ ఇఇ పుష్పలత, తహశీల్దార్లు శ్రీనివాస్ రావు, యోగేశ్వర రావు, సత్తుపల్లి మునిసిపల్ కమీషనర్ రవిబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.

# మోడీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థలు

- ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ
- ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేసే కుట్ర
- మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహిత వ్యాఖ్యలు
- కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం
- మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపణ

వరంగల్,ఏప్రిల్27( అక్షరం న్యూస్

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ప్రధాని మోదీ రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారని కడియం మండిపడ్డారు. దేశంలో ప్రజలకు ఉన్న స్వేచ్ఛా వాతావరణాన్ని లేకుండా చేసే కుట్ర మోదీ చేస్తున్నారని కడియం శ్రీహరి ఆరోపించారు. మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహితంగా మాట్లాడరని మండిపడ్డారు. కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అన్నారు. హనుమకొండలో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 400 సీట్లు గెలవాలని దేశంలోని మీడియా వ్యవస్థను మోదీ తన గుప్పిట్లో పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రసంగంలో హిందువు, ముస్లింలు వేరు, హిందువులు, క్రిష్టియన్లు వేరు అనే విధంగా మోదీ దిగజారి మాట్లాడుతు న్నారని కడియం శ్రీహరి మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తాం, అంబేద్కర్ సిద్ధాంతాల్ని వాదాన్ని అనగదొక్కుతామనే విధంగా



మాట్లాడుతున్నారని శ్రీహరి అన్నారు. ఎన్నికలు దేశానికి పరీక్ష సమయమని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పది సంవత్సరాల పాలనలో దేశంలో దళితులు, ముస్లింలు, క్రిస్టియన్లు, మహిళపై దాడులు పెరిగాయని శ్రీహరి ఆరోపించారు. ఓటు ద్వారా బీజేపీ మతతత్వ వాదాన్ని అడ్డుకోవాలని ఆయన అన్నారు. దేశంలో ఏ వర్గానికి మేలు చేశారో సమగ్ర అభివృద్ధికి చేసిన కార్యక్రమాలు ఏమిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు అన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేయిసినవేనని ఆయన అన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు పది సంవత్సరాలలో 20 కోట్ల ఉద్యగలు ఎక్కడిచ్చారు, ఎవరికిచ్చారో చెప్పాలన్నారు. దేశాన్ని అదానీకి, అంబానీకి తాకట్టు పెడుతున్నారని... పేదల పొట్టగొట్టి అదానీ, అంబానీ పొట్ట నింపారని కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. ౯÷లంగాణ ఏర్పాటుకు ప్రధాని మోదీ వ్యతిరేకి అన్నారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీ లేదన్నారు కడియం శ్రీహరి. విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు చేయకుండా కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వలేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని పార్లమెంటు ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలతో పెద్దగా సంబంధాలు ఉన్నాయని జాతీయ పార్టీల మధ్య పోటీ ఉంటుందని కడియం శ్రీహరి అన్నారు. కేసీఆర్ 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఏం అభివృద్ధి జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కూలిపోతే కేసిఆర్ తేలికగా తీసుకున్నారని పిల్లర్లు కూలిన తర్వాత నీటిని ఎలా నింపుతారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద కుర్చీలో కూర్చుని నీటిని నింపుతారా అని కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. హరీష్ రావు రాజీనామా ఓ డ్రామా ఆర్టిస్ట్ అని ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ మాఫీ చేస్తే రాజీనామాకు సిద్ధమని చెప్పిన హరీష్ రావు.. ఇప్పుడు రైతు రుణమాఫీ కాకుండా అనేక అంశాలను చేర్చడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బ్రతకాలంటే బీజేపీకి ఓట్లు పడకుండా చూడాలని ప్రజలకు సూచించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బలైంది ఎవరు.. కేసీఆర్ ఆదేశాలు లేకుండా ఫోన్ టాపింగ్ జరిగిందా అని కడియం శ్రీహరి ప్రశ్నించారు.

## తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీమతి దీప దాస్ మున్షి కి ఘన స్వాగతం పలికిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్







జ్యోతి నగర్ ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ఆహ్వానం మేరకు శాసనసభ్యులు ఇంటికి విచ్చేస్తున్న సందర్భంగా గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ దగ్గర తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీమతి దీప దాస్ మున్షి తో పాటు ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి కి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. రామగుండం ఎమ్మెల్యే మక్కా సింగ్ దీపా దాస్ కు శాలువాతో సత్కరించారు సత్కరించారు. ప్రభుత్వ సలహాదారులు హర్కల వేణుగోపాల్ రావు ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిర శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ స్వాగతం చెప్పారు. మంచిర్యాలలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు వెళ్తున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ ఇంచార్జి జనరల్ సెక్రెటరీ శ్రీమతి దీపదాస్ మున్షీ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ హర్కర వేణుగోపాల్ రావ్ కి రామగుండం బీ పవర్ హౌజ్ గడ్డ వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలకడం జరిగింది. వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ కొల్లిపాక సుజాత పాత పెల్లి ఎల్లయ్య మారెల్లి రాజిరెడ్డి ఆసిఫ్ పాషా యం ఎ రహీం అబ్దుల్లా క ర్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు అందజేసిన పోలీస్ కమిషనర్..



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)

ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు (కూలింగ్? గ్లాసెస్?) ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అందజేశారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని హైదరాబాదు కు చెందిన వైవిఎస్ హాస్పిటల్ డాక్టర్ యాకుబ్ పాషా షేక్ వితరణ గా అందజేసిన చలువ అద్దాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు.మండుతున్న ఎండలో డ్యూటీ చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా కూలింగ్? గ్లాసెస్? ఉపయోగించుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ మోహన్ బాబు, ఎస్సైలు రవి, సాగర్ పాటు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ యజమానులు పరిశుభ్రత పాటించాలి

### పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్




పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 27 అక్షరం న్యూస్

వాటర్ ప్లాంట్ యజమానులు పరిశుభ్రత పాటించాలి అని అన్నారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ శనివారం రోజున మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వాటర్ ప్లాంట్ యజమానులతో కమిషనర్ ఆకుల వెంకటేష్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా వాటర్ ప్లాంట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాటర్ ప్యూరిఫైడ్ చేసిన తర్వాతే ప్రజలకు అందించాలని వాటర్ క్యాన్లను శుభ్రంగా ఉంచుకోవాలని కాలం చెల్లిన వాటర్ క్యాన్లను మార్చాలని వేసవికాలంలో అధిక ధరలకు విక్రయించినట్లయితే చర్యలు తీసుకోబడతాయని మా మున్సిపల్ సిబ్బంది ద్వారా వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

మాజీ ఎమ్మెల్యే పెద్ది



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ఏప్రిల్ 27 అక్షరం న్యూస్:** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్.. కేసీఆర్, ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి రక్షణ కేసీఆర్ నాయకత్వం బిఆర్ఎస్ మాత్రమే, ఏప్రిల్ 27, 2001 తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు కృషి చేసింది.- తెలంగాణ రాష్ట్ర సమితి బీఆర్ఎస్ గా పరిణితి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, కర్షకుల కోసం, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక పోరాటాలు కొనసాగిస్తున్నాయి..- పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో అందరూ బిజీగా ఉన్నందున ఎలాంటి సందడి చేయవద్దని పార్టీ శ్రేణులకు సూచన.- రానున్న రోజుల్లోనూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది.- రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా మరోసారి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు పార్టీ తరపున ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.

## ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు వాడుతున్న విద్యుత్ పోల్స్ వివరాలు అందజేయాలి

**- టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శనం**



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -27 అక్షరం న్యూస్:** ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు వాడుతున్న విద్యుత్ పోల్స్ వివరాలను అందజేయాలని టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శనం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ విద్యుత్ సంస్థ వారి పోల్స్ వాడుతున్నందున ఒక్కో పోల్ కు పట్టణ ప్రాంతాలలో 20 రూపాయలు, గ్రామీణ ప్రాంతాలలో 15 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, సంబంధిత సెక్షన్ ఆఫీసుకు వచ్చి ఎన్ని పోల్స్ పై ఇంటర్నెట్ సర్వీస్ వాడుతున్నారు తెలియజేయాలని, విద్యుత్ సిబ్బందితో కలిసి ఉమ్మడి సర్వేలో పాల్గొని సరైన పోల్స్ లెక్కించేటట్లు చూడాలని బి. సుదర్శనం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రిల్ 27(అక్షరం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కేంద్రం లో గూడూరు సిఐ బాబురావు నేతృత్వంలో కొత్తగూడ.గంగారం పోలీసుల ఆకస్మికగా తనిఖీలు నిర్వహించారు. నెంబర్ ప్లేట్. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని .సరైన పత్రాలు నెంబర్ ప్లేట్ లేని వాహనాన్ని ఎవరైనా నడిపితే వారి పైన చట్టరితే చర్య తీసుకుంటామని సీఐ బాబురావు తెలిపారు కొత్తగూడ ఎస్సై దిలీప్. గంగారం ఎస్సై బి రవికుమార్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## మే డే ను విజయవంతం చేయాలి




**మహబూబాబాద్ జిల్లా/ కోత్త గూడ/ ఏ(పిల్ 27(అక్షరం న్యూస్):** కోత్తగూడ మండలంలో ని %జజూఅ (ఎశ్రీ%) న్యూ డెమోక్రసీ పార్టీ అనుబంధ సంఘమైన ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో ముష్మి లో గోడపత్రిక ఆవిష్కరణ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో ని ముష్మి గ్రామంలో 138 మే డే ను విజయవంతం చేయాలని గోడపత్రికను ఆవిష్కరించారు కార్యక్రమంలో ఐఎఫ్ టి యు ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు ఐలబోయిన మహేందర్ సురేష్ గ్రామపంచాయతీ కార్మికులు సంజీవరావు జీవన్ లక్ష్మి ఉప్పమ్మ పాల్గొన్నారు.

## నీ తోవ అందరు నడవాలే.. నీ తోటే అది షురూ కావాలే...



**కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్27(అక్షరం న్యూస్):** బాల్యంలోఉన్నప్పుడుభవిష్యత్తు ఆలోచించుయవ్వనంలో ఉన్నప్పుడు యదార్థం గమనించుబలం మీద ఉన్నప్పుడు భాద్యతలునెరవేర్చుపదవిలో ఉన్నప్పుడుప్రజలకు అందుబాటులో ఉండుముందు చూపుతో మంచి మార్గంలో వెల్లుఎనుక చూపుతో చెడును ఎల్లగొట్టు నువ్వస్తున్నవంటే జనం నీరాజనం పలకాలే నువ్ మాట్లాడుతుంటే జనం జేజేలు కొట్టాలే నువు నడుస్తుంటే జనంనీ ఎనుకాలే రావాలే నిన్ను చూసి తప్పు పారిపోవాలే నిన్ను చూసి న్యాయం మురిసిపోవాలే నిన్ను చూసి ధర్మం దద్దరిల్లి పోవాలేనిన్ను చూసి అవినీతి అంతం కావాలే నిన్ను చూసి విశ్వానికి విశ్వాసం పెరగాలే నిన్ను చూసి సత్యంనిత్యం నవ్వాలేనీ తోవ అందరు నడవాలే నీ తోటే అది షురూ కావాలే.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**- ఎస్సై నరేష్**




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 27:** లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవలు అభినందనీయమని ఎస్సై దూదిమెట్ల నరేష్ అన్నారు. మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై శనివారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు మండల కేంద్రంలో లయన్ క్లబ్ సభ్యులు ముందుకు వచ్చి చలివేంద్రంను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు మండల ప్రజలు చలివేంద్రంలోని నీరును వృద్ధ చేయకుండా వాడుకోవాలని నిర్వహకులు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పండి శంకర్ రెడ్డి, గంద్ర శ్రీకాంత్, కందుల అనిల్, ప్రదీప్ కుమార్, కడారి శ్రీనివాస్, రాజు, మణిరాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**- పూజల్లో.. పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్**



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 27 అక్షరం న్యూస్:** ఆంజనేయ స్వామి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆకాంక్షించారు. శుక్రవారం మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామీ దేవాలయంలో శివ పంచాయతన నవగ్రహ సహిత శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో శాసనసభ్యులు విజయ రమణారావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుబిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, ఉమ్మడి రాష్ట్ర మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షులు చేతి ధర్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనవేన సదయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి మునీర్, జిల్లా కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్), మాజీ సర్పంచ్మాదాసి సతీష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు, మైనార్టీ సేల్ మండల అధ్యక్షులు ఎండి రహీం ఖాన్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిమేడి అశోక్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులుఅల్లం దేవేందర్ యాదవ్,గ్రామ యువత అధ్యక్షులు రానవేన క్రాంతి కుమార్,ఎంపిటిసి రావి సదానందం, మాజీ ఎంపిటిసి బంగారి రమేష్,రానవేన శ్రీనివాస్, ఎనగంటి రవి, తాంద్ర సురేష్, ఎనగంటి నవీన్ మరియు హనుమాన్ దీక్ష స్వాములు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత మేలుకో....!?





**- మిరుదొడ్డి మీటింగ్ లో...ఎంపీ అభ్యర్థి నీలం మధు**
**- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక..**
**- కాంగ్రెస్ కండువా కప్పుకున్న...**
**- మిరుదొడ్డి ఎంపీపీ గజ్జల సాయిలు**
**- పిఎసిఎస్ చైర్మన్ రాజలింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి నరసింహులు**

**మెదక్ బ్యూరో, మిరుదొడ్డి, ఏప్రిల్ 27(అక్షరం న్యూస్):** జరుగబోయో పార్లమెంట్ ఎన్నికలలో యువత ఒకటికి రెండు సార్లు ఆలోచించి ఓటు వెయ్యాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల కేంద్రంలో రోడ్ షో తరువాత గాంధీచౌక్ కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి, రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ సర్కార్ యువతకు తీవ్రని అన్యాయం చేసిందని విమర్శించారు. లక్షలలో ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మబలికి ఓట్లను దండుకున్నారని అన్నారు. పేదలకు భూములు, ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగిస్తూ, నాలుగు నెలల్లోనే ఐదు క్యారెంటీలను అమలు చేసిందని గుర్తు చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపిస్తే మెదక్ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. ఇందుకోసం తాను రాష్ట్రీయ, దేశీయ కంపెనీలతో మాట్లాడి ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని ఈ సందర్భంగా నీలం మధు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు పిఏసిఎస్ చైర్మన్ రాజా లింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి చంద్రం నరసింహులు, కోపరేటివ్ డైరెక్టర్ అల్వాల నాగులు, రవి, నరసింహులు పుట్టయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక..**

దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీ నేతలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మిరుదొడ్డి ఎంపీపీ గజ్జల సాయిలు, పిఏసిఎస్ చైర్మన్ రాజలింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి నరసింహులు, కోపరేటివ్ డైరెక్టర్లు అల్వాల నాగులు రవి, నరసింహులు, పుట్టలయ్య, మంగలి నరసింహులు, యాదయ్యలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మిరుదొడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో వీరంతా పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇలా సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకోగా వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మిరుదొడ్డి మండలం మల్లుపల్లి నుంచి కళా నరసింహులు, పాలమాకుల ఎల్లయ్య, ఎన్ ఉషయ్య, పాలమాకుల మల్లేశం, యాదగిరి లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. లక్ష్మీ నగర్ కు చెందిన టిఆర్ఎస్ నాయకులు ఆ గుర్రం తిరుపతిరెడ్డి, రఘురాం బుచ్చిరెడ్డి, బాల్ రెడ్డి, రాజయ్య, లింగం, రాములు పార్టీలో చేరారు, అలాగే ఆల్వాల గ్రామం నుంచి కిష్టయ్య నరసింహులు సిరియాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వీరందరికీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# ఇది ఆర్ఆర్ఆర్ చాయ్.. ఎంతో స్పెషలోయ్..





**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)** ఖమ్మం: సీపీ ఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం ప్రచారం లో భాగంగా.. ఇలా ఓ హొటల్ లో చాయ్ కాచారు. నగరంలోని టీ డీ పీ కార్యాలయం ఎదుట ఉన్న హొటల్ కి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణ కుమారి, మువ్వా విజయ్ బాబు, ముద్దిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ తదితరులతో కలిసి వెళ్లారు. అక్కడ..వంట శాల వద్ద గరిట చేతబట్టి సలసలా.. మరుగుతున్న టీ ని చక్కగా కలిపేసి ఆపై ఎంచక్కా..గ్లాస్ లోకి పోసి అందించారు. ఇలా అందరితో మమేకమవుతూ..రఘురాం రెడ్డి తన ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. అక్కడే అల్పాహారం గావించి తనదైన శైలిలో ఆకట్టుకున్నారు.

# మూడోసారి మోడినే ప్రధాని...





**- పెద్దశంకరంపేట్ లో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ ప్రచారం...**

**మెదక్ బ్యూరో, పెద్దశంకరంపేట్, ఏప్రిల్ 26(అక్షరం న్యూస్):** కేంద్రంలో మూడోసారి కూడా బిజెపి పార్టీనే అధికారం చేపడుతుందని జహిరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీపాటిల్ భవిష్యం పలికారు. శనివారం అయన మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికల్లో 400కు పైగా స్థానాలు గెలుచుకొని మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో చిలపల్లి కమలాపూర్ గ్రామాలకు చెందిన 50 మంది కి పైగా యువకులు బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు.. దేశవ్యాప్తంగా యువకులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు అన్నారు.. గ్రామాలలో బిజెపి కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ మూడోసారి కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని వివరించాలన్నారు.. జహీరాబాద్ ఎంపీగా తనను ఆశీర్వదించి గెలిపించాలన్నారు.. ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు... ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ లు అశోక్ సూర్య ప్రకాష్ శ్రీశైలం.. శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ గంగారెడ్డి.. చిలపల్లి కమలాపూర్ గ్రామాలకు చెందిన రోషి రెడ్డి కృష్ణారెడ్డి గంగయ్య దుర్గేష్. దావీద్ శివకుమార్ జాడు రమేష్ లక్ష్మణ్ శ్రీనివాస్ రమేష్ వెంకటేష్ భాస్కర్లతో పాటు పలువురి యువకులు అధిక సంఖ్యలో బిజెపిలో చేరారు.

## బీహార్ కూలీల వసతి గృహాలను తనిఖీ చేసిన పోలీస్ సిబ్బంది



**శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 26( అక్షరం న్యూస్):** శంకరపట్నం మండల కేంద్రంలో సిపి అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు కావేరి సీడ్స్ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్న బీహార్ కూలీల వసతి గృహాలను హుజురాబాద్ సిఐ పులి వెంకట్,కేశవపట్నం ఎస్సై లక్ష్మారెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వలస కూలీలు రాకపోకలు సాగిస్తుండడంతో వసతిగృహాలపై తనిఖీలు నిర్వహించినట్లు సిఐ తెలిపారు.బీహార్ కూలీల ఆధార్ కార్డులు నమోదు చేసుకున్నారు. అనంతరం ఆముదాలపల్లి ఎక్స్ రోడ్ వద్ద పలు వాహనాలను తనిఖీలు చేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ బలగాలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడే విజయవంతం చేయాలని సిఐటియు కరపత్రాల పంపిణీ



**జ్యోతి నగర్ ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేని విజయవంతం చేయాలని సిఐటియు అనుబంధం రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ కార్మికులకు పిలుపునిచ్చారు.శనివారం ఎన్టిపిసి ప్లాంట్ గెట్ 2 వద్ద యూనియన్ ఆధ్వర్యంలో 139 వ మేడే విజయవంతం చేయాలని కార్మికులకు కరపత్రాల పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 138 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన విరోచిత పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి 8 గంటల పని విధానం,కొన్ని హక్కులు దక్కాయని, మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సాంకేతం, కార్మిక వర్గ చైతన్యానికి ప్రతిరూపం, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒకటైన కాలానికి నిలువెత్తు సాక్షమని తెలిపారు.యూనియన్ ఆధ్వర్యంలో జరిగే 139 వ మేడే ను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.యూనియన్ నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, దండ రాఘవరెడ్డి,కాదశి మల్లేష్,కే రాజకుమార్, నారాయణరెడ్డి, రవి, భూమయ్య, వెంకన్న, పరమేష్, భాస్కర్, సాంబయ్య, శ్రీనివాస్, వెంకన్న, శివపాల్ సింగ్ పాల్గొన్నారు.

## కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 27:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ అన్నారు. మండలంలోని నిడిగొండ, శ్రీమన్నారయ ణపురం, పడమటిగూడెం, ఫతేషాపూర్ గ్రామాలలో శనివారం జరిగిన బూత్ కమిటీల నియామకంతో పాటు ఆదివారం జరిగే మాజీ సిఎం కేసీఆర్ బస్సు యాత్రకు కార్యకర్తల సమీకరణ సన్నాహక సమావేశాలలో వారాల రమేష్ పాల్గొని మా ట్లాడారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జీ మడ్లపల్లి సునీత, శివరాత్రి రాజు, బొంగు ఐలయ్య, జోగు శ్రీకాంత్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**- 25 కిలోల బియ్యం అందజేత**



**జ్యోతి నగర్ , ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి పరిధిలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన మేకల రవికుమార్ (29) ఇటీవల వడ దెబ్బ కారణంగా మృతి చెందగా విషయం తెలుసుకున్న సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తన బృందంతో శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా 25 కిలోల బియ్యం అందజేసి, మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మేకల రవికుమార్ వడదెబ్బతో చనిపోవడం బాధాకరమని, మృతుడి వృద్ధ తల్లిదండ్రులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, చీదూరు వసంతరావు, మధు, దుర్గం రాంప్రసాద్, సిద్ధ శంకర్ , మేరుగు నగేష్, రాంపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## తల్లాడలో చెక్ పోస్ట్ ను పరిశీలించిన వైరా సీఐ నునావత్ సాగర్

**- వాహనాలను తనిఖీచేసిన సీఐ..**



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్):** దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తల్లాడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కల్లూరు కు వెళ్లే రోడ్డులో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆ చెక్ పోస్ట్ ను వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ నునావత్ సాగర్ పరిశీలించారు. అనంతరం ఆయన వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని, ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. అక్రమంగా మద్యం, నగదును తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



**- అశ్వారావుపేట కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో మంత్రి పొంగులేటి**

**- ప్రజా సేవకే రఘు రాం రెడ్డి పోటీ చేస్తున్నారు: మంత్రి తుమ్మల**

**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)** అశ్వారావుపేట: కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించి.. సోనియమ్మ కు కానుక అందజేద్దాం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి దమ్మపేట మండలం ముష్టిబండ వద్ద ఏర్పాటు చేసిన అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం లో మాట్లాడారు. ఉత్కంఠ తర్వాత టికెట్ ను అధిష్టానం పరిపరి విధాల ఆలోచించి అభ్యర్థిని ఎంపిక చేసిందని తెలిపారు. అన్ని నియోజక వర్గాల్లో ముగిశాక మండల స్థాయిలో కూడా కీలక సమావేశాలు పెడతామని అన్నారు. దేశ సమైక్యత కోసం, రాహుల్ గాంధీనీ ప్రధాని చేసేందుకు..తెలంగాణ లోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి కే సీ ఆర్ కు వాత పెట్టారని, లోక్ స ఎన్నికల్లో నూ అదే గతి పడుతుందని ఎద్దేవా చేశారు. రఘు రాం రెడ్డి కోసం అంతా శ్రమించాలని కోరారు.

**రఘు రాం రెడ్డి కుటుంబానిది సేవా గుణం..: తుమ్మల**

రామ సహాయం రఘు రాం రెడ్డి తండ్రి సురేందర్ రెడ్డి గతంలో నాలుగు సార్లు ఎం పీ గా, నాలుగు సార్లు ఎమ్మెల్యే గా ఎంతో సేవ చేశారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు తనవంతుగా సేవ చేసేందుకే పోటీ చేస్తున్నారని తెలిపారు.నేను ఔటర్ కాదు..లోకల్: రఘురాం రెడ్డి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి మాట్లాడుతూ.. తనది కూసుమంచి మండలం చేగొమ్మ స్వగ్రామం అని, రాజకీయ ప్రత్యర్థులు అంటున్నట్లు ఔటర్ కాదు అని..నేను లోకల్ అని తెలిపారు. ప్రజా సేవకే ఈ జీవితం అంకితం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర నాయకులు మువ్వా విజయ్ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జెడ్పీ టీసీలు, ఎంపీ టీసీ లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# మతోన్మాద బీజీపీని ఓడిస్తేనే దేశానికి రక్షణ

**- సార్వత్రిక ఎన్నికల్లో సిపిఐ శ్రేణును భాద్యతగా పనిచేయాలి....**

**- కూనంనేని సమక్షంలో వంద కుటుంబాలు చేరికలు....**

**- ప్రజల సమస్యలు, పార్టీ విస్తరణ లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి కొత్తగూడెం శాసనసభ సభ్యులు : కూనంనేని సాంబశివరావు**



**భద్రాద్రి జిల్లా /సుజాతనగర్/ ఏప్రిల్.27/ అక్షరం న్యూస్ :** ప్రజల సమస్యలు, పార్టీ విస్తరణ లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండల పరిధిలోని నాయకులగూడెం, మర్రితండా తదితర గ్రామాల నుంచి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో వంద కుటుంబాలు శనివారం సీపీలో చేరారు. ఈ మేరకు మండలంలోని నాయకులగూడెం, మర్రితండా గ్రామాల్లో వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వీరు సిపిఐలో చేరారు. వీరికి పార్టీ కండువాకప్పు పార్టీలోకి కూనంనేని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ మతోన్మాద, కార్పొరేట్ బీజీపీ ప్రభుత్వాన్ని గద్దెదించితేనే దేశానికి, దేశ సంపదకు రక్షణ ఏర్పడుతుందని, ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని కూనంనేని అన్నారు. పదేళ్ల మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూనే కొనసాగిందని, రైతులు మొదలు సామాన్యప్రజలు కష్టాలతోనే కాలం వెళ్లదీశారని అన్నారు. మళ్లి బిజెపి గద్దెనెక్కితే దేశం అదోగతిపాలవుతుందని, విచ్చలవిడిగా ప్రజా, కార్మిక, రైతు, ఉద్యోగ చట్టాలని తీసుకువచ్చి బ్రతుకు లేకుండా చేస్తారని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలను ఆయుదంగా మలుచుకొని బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీపై నమ్మకంతో కొత్తగూడెం నియోజకవర్గ స్థానంలో గెలిపించి చట్టసభకు పంపారని వారి నమ్మకానికి అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తీర్చేందుకు ఎల్లవేళలా సిపిఐ సిద్ధంగా ఉంటుందని అన్నారు. సిపిఐలో చేరినవారిలో మండే నాగేశ్వర్ రావు, మండే నాగరాజరాజేశ్వరి, వీర రావు, బాలు లక్ష్మీనారాయణ, మూడు శ్రీను, శంకర్, గుగులోత్ శ్రీను, భూక్యా వినోద్ కుమార్, మూడు హస్లీ, భూక్యా చిట్టెమ్మ, బొడ్డు నాగమణి, ఎస్ కె ఎంబీ, కళావతి తదితరులు వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల నాయకులు భూక్యా దస్రు, కుమారి హన్మంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర రావు, మంగ్యా, పొదిల శ్రీనివాస్, వేల్పుల భాస్కర్, వీర్ల మల్లేష్, దండు నాగేశ్వర్ రావు, తాళ్లూరి పాపారావు, ధర్మారావు, బొడ్డు కేశవరావు, కుమారి కృష్ణ, గణేష్, కొర్ర లక్ష్మ, భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు

**- బలరాం గెలుపుకు నర్సంపేట నుంచి అధిక మెజారిటీ**



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం /ఏప్రిల్ 27 అక్షరం న్యూస్:** ఇందిరమ్మ పాలనలోనే సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు. ఖానాపురం మండలంలో ఏర్పాటుచేసిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తో పాటు ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొనడం జరిగింది అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని ఈ ప్రాంతంలో మోడల్ స్కూల్లో, నేషనల్ హైవే 365 తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు100 రోజుల పని ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ కల్పించిందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఐదు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని చదువుకున్న యువకులు లక్ష రూపాయల వేతనం ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు స్వామినాథన్ సిఫారసు మేరకు ఎమ్మెస్ పి కి చట్టపరమైన హొదా కల్పిస్తామని ప్రతిరోజు 400 రూపాయలు కూలి ఇచ్చే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తామని దేశవ్యాప్తంగా జనగణన చేసి జనాభా ప్రాతిపదికన అభివృద్ధి సంక్షేమం రిజర్వేషన్లు కల్పిస్తామని అన్నారు పంద్రాగస్టులో రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి తీరుతామని నర్సంపేట నియోజకవర్గం నుంచి బలరాం నాయక్ అత్యధిక మెజార్టీని అందించి కేంద్రంలో కీలక భూమిక పోషించే విధంగా గెలిపిస్తామని అన్నారు.

# ప్రతీ బూత్‌లో ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలి



**- తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.**



**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్):** గ్రామాల్లోని ప్రతీ బూత్ లో బీజేపీ ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి సూచించారు.తిమ్మాపూర్ మండల కేంద్రం లో శనివారం శక్తి కేంద్రాల ఇంచార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతీ బూత్ లో పార్టీ కార్యక్రమాలను కొనసాగించేలా శక్తి కేంద్ర ఇంచార్జి లు వ్యవహారించాలని అన్నారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బండి సంజయ్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు బూత్ కార్యకర్తలతో పాటుగా ప్రతీ బీజేపీ నాయకుడు కృషి చేయాలని అన్నారు. ఓటర్ జాబితా ప్రకారం ప్రతీ ఓటర్ ను కలవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేసినటువంటి పథకాల వివరాలను ప్రజలకు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు మండల కో-ఆర్డినేటర్ ముదుగంటి సాగర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, వివిధ మోర్చాల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.

# నా ఆరాటం ..పోరాటం జిల్లా ప్రజల గురించే..





**- నేనేంటో జిల్లా ప్రజలకు తెలుసు..**
**- బతికినంత కాలం జిల్లా ప్రజలతోనే .**
**- ఈ మట్టి వాసన తెలిసినోడిని..**
**- గెలిపించండి మీ గొంతుకనవుతా...**
**- బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్):** నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను..ఇక్కడే పుట్టి పెరిగి ఇక్కడే బతికాను ...వారితోనే నిత్యం కలిసి మెలిసి జీవితాంతం ఉంటాను .. నా తల్లి పుట్టిన వూరు కొక్కిరేణి గ్రామం..నా గొంతిలో ప్రాణం ఉన్నంత కాలం నా ప్రజలతోనే వారి మధ్యలోనే ఉంటా...ఈ ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో మళ్లీ పార్లమెంట్ కు వెళ్లి ప్రజా సమస్యలపై కొట్లాడి మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నామ మాట్లాడారు.గత రెండు ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపితే పార్లమెంట్లో తెలంగాణ గొంతుకనై విభజన హామీలు, ప్రాజెక్టులు, నిధులు ,అనేక సమస్యల పైన గళాన్ని పార్లమెంట్లో వినిపించి వాటిని సాధించానని చెప్పారు.
నా జీవితం తెరిచిన పుస్తకం అని , ఎప్పుడూ 24 గంటలు మా ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయని అన్నారు. పార్టీలకతీతంగా ప్రజా సేవచేస్తున్నానని తెలిపారు .ఎవరు ఏ పని మీద ఆఫీసుకు వచ్చిన, ఢిల్లీ వచ్చిన అందర్నీ కలుపుకొని వారికి అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు.ఎక్కడికి వెళ్లినా ఆరాటం..నా పోరాటం జిల్లా ప్రజల గురించే ఆలోచన చేసుకుంటానని తెలిపారు.ఆ రెండు పార్టీల ఎంపీలు ఏనాడు తెలంగాణ గురించి గానీ జిల్లా ప్రజల సమస్యల గురించి గానీ పార్లమెంట్ లో మాట్లాడలేదని తెలిపారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి వెనక తన కృషి ఎంతో ఉందని తెలిపారు. రైల్వేలైన్లు , అండర్ వాసులు, జాతీయ రహదారులు, రైల్వేస్టేషన్ అభివృద్ధి ,సిసి రోడ్లు వివిధ పథకాల కింద జరిగిన అభివృద్ధి వెనుక తన కృషి ఉందని చెప్పారు .
కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులను తీసుకువచ్చి జిల్లాలో అభివృద్ధికి ఖర్చు చేశానని చెప్పారు .కేంద్రం పై పోరాటం చేయడం వల్లనే ఎన్నో సాధించామని చెప్పారు.
తన తల్లి ది తిరుమలాయ పాలెం మండలం కొక్కిరేణి గ్రామమని, 10వ తరగతి వరకు పాల్వంచ లో, ఇంటర్ కొత్తగూడెంలో చదివానని నామ గుర్తు చేశారు. ఇక్కడి ప్రజలతో నాకు రాజకీయాల్లోకి రాకముందు నుంచే అను బంధం ఉందని, సంపాదించిన దానిలో తన కన్నబిడ్డలకు పెట్టుకున్నట్లే జిల్లా ప్రజలకు కూడా పెట్టుకున్నానని చెప్పారు. ప్రజాసేవలోనే ముందుకు సాగుతున్నానని, మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని కోరారు .
తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా
పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేసిన సంగతి తెలిసిందేనని పేర్కొన్నారు. కరోన సమయంలో 5 జిల్లాల్లో శానిటైజర్ , మాస్కులు భారీగా పంపిణీ చేయడం జరిగిందని, మంచినీటి ఎద్దడిని ఎదు ర్కొన్న గ్రామాలకు ట్యాంకర్లు పంపి ప్రజల దాహార్తిని తీర్చడం జరిగిందని గుర్తు చేశారు .ఏ సమస్య వచ్చినా నా ఇంటి సమస్య గా భావించి ప్రజా సమస్యలు పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు .. నమ్మశక్యం కాని విధంగా ఎంతో అభివృద్ధి చేసిన కెసిఆర్ కు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు .తెలంగాణ గొంతుక పార్లమెంట్లో వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీలు చేయ వలసిన బాధ్యత అందరిపైనా ఉందని నామ చెప్పారు .
పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ జిల్లా ఎల్లలు , జిల్లా నైసర్గిక స్వరూపం, జిల్లా సమస్యలు తెలియనటువంటి వ్యక్తులు పోటీలో ఉన్నారని అన్నారు. జిల్లా గురించి ప్రజా సమస్యల గురించి నిత్యం ప్రజల మధ్య ఉండే నామను గెలిపిస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధి స్తుందని అన్నారు . జిల్లా చరిత్ర తెలియని వ్యక్తులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు .
జిల్లా అభివృద్ధితో ఎటువంటి సంబంధం లేనివ్యక్తులను తిప్పికొట్టాలని అన్నారు.
టూరిస్టుల్లా వచ్చే వారిని ప్రజలు నమ్మవద్దని అన్నారు .
ఏడు నియోజకవర్గాల ప్రజలు నామను మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపేందుకు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు .
అందరివాడైన నామ జీవితం తెరిచిన పుస్తకమని, అజాత శత్రువు అని , ఆయనకు ఓటు వేసి పార్లమెంటుకు పంపాల న్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయాలన్న తెలంగాణ వాణి పార్లమెంట్లో వినిపించా లన్న నామ ను మంచి మెజార్టీతో గెలిపించాలని మధు చెప్పారు .
మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఖమ్మం జిల్లా ప్రజలతో అవినాభావ సంబంధం కలిగి ఉన్న నామను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనాఉందన్నారు .ఆయన గెలుపు ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు .ఈ నెల 29 ,30 తేదీల్లో జరిగే కేసీఆర్ బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లా డుతూ 60 ఏళ్ల పాటు ప్రజల్ని గోస పెట్టిన కాంగ్రెస్ ను తరమాలని అన్నారు.ఈ సమయంలో నామ లాంటి నాయకుడు లోక్సభలో ఉండాలని ,తద్వారా తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అలవికాని హామీలు తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందని వద్దిరాజు రవిచంద్ర అన్నారు
కాంగ్రెస్ పార్టీ వల్ల ఒరిగేది ఏమీ లేదని ,ఉన్న ఏకైక రాజ్యసభ సీటును కేసీఆర్ బిసి లకు ఇచ్చారని, కెసిఆర్ ను బీసీలంతా కాపాడుకోవాలని అన్నారు .
విలేఖర్ల సమా వేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు,ఉప్పల వెంకట రమణ, ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు రిటైర్డ్మెంట్ బెనిఫిట్స్ జిఓను అమలు చెయ్యాలి

**- అంగన్వాడీలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కింది**
**- అంగన్వాడీ లు సమ్మె కు సిద్ధం కావాలి**
**- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్**

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఏప్రిల్.27/ అక్షరం న్యూస్:** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అంగన్వాడీ యూనియన్లు చేసిన 20 రోజుల సమ్మె సందర్భముగా ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్టంలో అంగన్వాడి టీచర్స్ రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ స్కిం ద్వారా టీచర్ కు 2 లక్షలు , ఆయా కు 1లక్ష రూపాయలు తో పాటు ఆసారా పెన్షన్ , ఇస్తాం అని హామీ ఇచ్చిం యూనియన్ నాయకులు ముందు ఒప్పుకుని జిఓ విడుదల చేయడం జరిగిందని , ప్రజా పాలన అందిస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఐసిడిఎస్ మెమో నెం1334 / ఐసిడిఎస్ -1/2024 డేటెడ్ : 26/04/2024 ప్రకారం ఈ నెల ఏప్రియల్ 31 నాటికి సర్వీస్ పూర్తి చేసిన అంగన్వాడీ టీచర్స్ అందరిని పదవీవిరమణ చేయాలని బెనిఫిట్స్ క్రింద టీచర్ కు ఒక లక్ష , ఆయాకు 50, వేలు ఇస్తాం అని సర్కులర్ విడుదల చేశారని, గత ప్రభుత్వం 2 లక్షలు టీచర్ కు , హెల్పేర్ కు 1 లక్ష ఇస్తాం అని జిఓ విడుదల చేస్తే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతం కంటే పెంచాల్సింది పోయి తక్కువ చేయటం దుర్మార్గం అని ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు . గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి నెల 14 వ తేదీ నాటికి అంగన్వాడీ ల గౌరవ వేతనం ఇచ్చెదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలు కావస్తున్నా ఇంత వరకు పెండింగ్ జీతం ఇవ్వలేదని అన్నారు . వేసవి సెలవలు ఇస్తాం అని మంత్రి సీతక్క హామీ ఇచ్చి మాట నిలుపుకోలేదని, ప్రభుత్వ పాఠశాలలకు సెలవలు ఇస్తున్న ప్రభుత్వం, చిన్నపిల్లలు ,గర్భిణీ లు మండు టెండాల్లో అంగన్వాడీ కేంద్రాలకు ఎలా వస్తారో అధికారులు సమాధానం చెప్పాలని అన్నారు .తక్షణం గత ప్రభుత్వ హయం లో ఇచ్చిన రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ ఇచ్చే జిఓ ను అమలు చెయ్యాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ రద్దు చెయ్యాలని, లేని ఎడల మరో సారి ప్రభుత్వం విధానాల పై నిరసనగా సమ్మె కు అంగన్వాడి లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి కె. జమలయ్య , అసోసియేసన్ జిల్లా అధ్యక్షులు గొనె మణి పాల్గొన్నారు.




# మీ తో నడుస్తా.. అందరికీ అండగా నిలుస్తా..




**- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి**
**- తెల్లవారుజామునుంచే పటేల్ స్టేడియం లో వాకర్లతో కలిసి ప్రచారం షురూ..**

**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్):** ఖమ్మం:అపుడే తెలతెలవారుతుండగా.. మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని..అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులేస్తూ..క్రికెట్ క్రీడాకారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి..ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోయారు రఘు రాం రెడ్డి.
సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి ..ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి.. తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండోర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి, హుస్సేన్, వడ్డెబోయిన శ్రీనివాస్, నెల్లూరు చంద్రయ్య, వాకర్స్ క్లబ్ బాధ్యులు మలీదు నాగేశ్వరరావు, కేతినేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల కమీషన్ అబ్జర్వర్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 27:** మండలంలోని నిడిగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కమిషన్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణవీర్ చంద్ శనివారం సందర్శించారు. పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు అనుగుణంగా ఉన్నాయా లేవా అన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనాపూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న, తహసీల్దార్ పురం యుగేందర్, స్టేషన్ ఘనాపూర్ ఏసీపీ బీమ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి ఎఫ్ సి క్రాస్ రోడ్ లో పోలీసుల వాహనాల తనిఖీ



**జ్యోతి నగర్ ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎన్టిపిసి ఎఫ్సిఐ క్రాస్ రోడ్ లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన ఈ కేంద్రంలో ఉన్న పోలీసులు శనివారం వాహనాలు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలు మేరకు నగదు మద్యం తరలింపు విషయంలో వాహనాల సోదా. కారులో జీపులు ద్విచక్ర వాహనాలు తనిఖీ కొనసాగించారు ఉదయం నుంచి రాత్రి వరకు ఈ సో దాలు కొనసాగుతున్నాయి. రామగుండం సిఐ అజయ్ బాబు ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ ఈ ప్రత్యేక ఎన్నికల సోదా కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు.

## ఆటపాటలతో నేర్పించే విద్యతోనే చిన్నారులలో మానసిక ఉల్లాసం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 27:** అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటల ద్వారా నేర్పించే విద్యతోనే చిన్నారులలో మానసిక ఉల్లాసం కలిగించిన వారమవుతామని పంచాయతీ కార్యదర్శి త్రివేణి అన్నారు. మండలంలోని కోమల్ల అంగన్వాడీ కేంద్రంలో శనివారం ప్రీ స్కూలే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి త్రివేణి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సంబంధించిన చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి పౌష్టికాహారం అందించే అంగన్వాడీ కేంద్రాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాల్సిన అవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రేమలత, లక్ష్మి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడిగా పులి కార్తీక్



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 27: మత్స్య శాఖ కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడిగా మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెం దిన పులి కార్తీక్ ను నియమిస్తు రాష్ట్ర మత్స్య శాఖ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పులి కార్తీక్ మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మత్స్య కార్మికుల అభ్యున్నతితోపాటు, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అంకితభావంతో కృషి చేస్తానని అన్నారు, తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, పోకల శ్రీనివాస్, కిరణ్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## పోలింగ్ బూత్లను తనిఖీ చేసిన ఆర్డీవో గంగయ్య



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్27 (అక్షరం న్యూస్): లోక్సభ జనరల్ ఎన్నికల సందర్భంగా శనివారం ఓదెల మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన పెద్దపల్లి ఆర్డిఓ బొద్దుల గంగయ్య ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద సరైన వెల్తురు కరెంటు నీటి సౌకర్యం ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి. యాకన్న రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ బి రాజేందర్. నర్సింగం పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సప్తహ కార్యక్రమంలో పాల్గొన్న సంగమేశ్వర్



**మద్నూర్ /ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** డోంగ్లీ మండలం మొఘ గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి సప్తహ కార్యక్రమం లో మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పాల్గొన్నారు. సప్తహ లో పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గురువుల యొక్క ఆశీర్వాదం పొందటం జరిగింది. ఈ కార్యక్రమం లో వందలాది మంది భక్తులు దైవ భక్తి తో సప్తహ లో పాల్గొన్నారు.




# రైతు రుణమాఫీ గురించి మాట్లాడే నైతికత



# బిఆర్ఎస్‌కు లేదు..

✦ విమర్శించడానికి సిగ్గుండాలి ✦ బిజెపి పార్టీకి బీఆర్ఎస్ బి టీం రెండు ఒకటే ✦ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులకు తెల్లరేషన్ కార్డు మంజూరు ✦ రాష్ట్రంలో అన్ని పార్లమెంట్ స్థానాలను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత కార్యకర్తలదే... ✦ ప్రాంతాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా బిజెపి ప్రయత్నిస్తుంది మంత్రి : పొంగులేటి శ్రీనివాసరెడ్డి ... ✦ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు ..... ✦ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులను ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం .... ✦ నేను పక్కా లోకల్ ...జిల్లా ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించింది కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి : రఘురాం రెడ్డి





**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఏప్రిల్.27/ అక్షరం న్యూస్** : రైతు రుణమాఫీ గురించి మాట్లాడే నైతికత బిఆర్ఎస్ కు లేదని....విమర్శించడానికి సిగ్గుండాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘాటుగా స్పందించారు . పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కొత్తగూడెం పట్టణ చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

**కాంగ్రెస్ గెలుపు మీ గెలుపు ఇండియా కూటమి గెలుపు పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి**

పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కొత్తగూడెం పట్టణ చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మన ఉమ్మడి జిల్లాకు ముగ్గురు మంత్రులైన భట్టి విక్రమార్క ,తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు ఒక రాజ్యసభ సభ్యురాలు మన రేణుకమ్మ లాంటి మంత్రులను ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోలో ఐదు గ్యారంటీలని ఇప్పటికే అమలు చేసిందని, మిగిలిన గ్యారంటీలు త్వరలోనే అమలుచేస్తుందని , ఇందులో ఆగస్టు15 లోపు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ కూడా చేస్తుందని అన్నారు. నేను ఖమ్మం బిడ్డనని నేను నాన్ లోకల్ అంటూ ప్రచారం చేస్తున్నారని ,నేను పక్కా లోకల్ నాకు జిల్లా ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించిందని, నేను జిల్లాను అభివృద్ధి చేయడం కోసం పని చేస్తానన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో ఎన్నో అక్రమాలు చేసిందని ,దాన్ని సరి చేసే తలనొప్పి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి తగిలిందని , కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మన దేశ ఆర్మీ, నేవి లాంటి పటిష్ట రంగాల్లో అగ్నివిర్ ల పేరుతో యువతను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తుందని ,కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అగ్నివిర్ ను రద్దు చేస్తుందని అన్నారు. కావున పార్లమెంట్ ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**పార్లమెంట్ ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీ కారును తుక్కు కాంటాకు పెట్టే సమయం వచ్చింది మంత్రి పొంగులేటి**

గత అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి పోటీ చేయాలని కార్యకర్తలు పట్టుపట్టినా కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా మిత్రపక్షమైన సిపిఐ కి కేటాయించడంతో కాంగ్రెస్ శ్రేణులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనే నేను చెప్పిందే తడవు ఉమ్మడి జిల్లాలో పధికి పది స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి కాంగ్రెస్ అధిష్టానానికి కానుక ఇచ్చారని ,నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ,నాయకులకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రైతు రుణమాఫీ గురించి మాట్లాడే నైతికత బిఆర్ఎస్ కు లేదు....విమర్శించడానికి సిగ్గుండాలని ఘాటుగా స్పందించారు. బిజెపి పార్టీకి బీఆర్ఎస్ బి టీం అని రెండు ఒకటే పార్టీలని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులకు తెల్లరేషన్ కార్డు మంజూరు చేస్తామని, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని విచారణ జరిపిస్తామని ,గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన కాళేశ్వరం పై కూడా విచారణ జరిపిస్తామని , రాష్ట్రంలో అన్ని పార్లమెంట్ స్థానాలను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని, ప్రాంతాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా బిజెపి ప్రయత్నిస్తుందని , గతంలో బీఆర్ఎస్ పార్టీ మాయమాటలు నమ్మి వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరి అక్కడ ఇమడలేక కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ శిరస్సు వంచి ఆహ్వానం పలుకుతున్నానన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన కాంగ్రెస్ అనుకూల ఫలితాలే.. లోక్ సభ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతాయని , బీఆర్ఎస్ పాలకులకు గత పది సంవత్సరాల్లో ప్రజలు గుర్తు రాలేదని, వారి ప్రభుత్వం పడిపోయాకనే జనం మీద ద్యాస మొదలైందా అని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. మతోన్మాద బీజేపీ సర్కారు ను గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎన్నికల సమన్వయ కర్త తుళ్లూరి బ్రహ్మయ్య, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, తోట దేవి ప్రసన్న, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, సీ పీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, పెద్దబాబు, చీకటి కార్తీక్, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, ఐ ఎన్ టీ యు సీ నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, ఎండీ.రజాక్, విప్లవ రెడ్డి, టీజేఎస్ నాయకులు రామనాథం, సుందర్లాల్ కోరి, బాల ప్రసాద్, వెంకటేష్, కనకరాజు అమ్ములు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# దేశానికి శ్రీరామరక్ష బిజెపి..

**- మోడీ ప్రభంజనాన్ని ఇంటింటికి చేరవేయండి: డాక్టర్ కే లక్ష్మణ్**



**జ్యోతి నగర్ ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ 4:** భారతదేశ అభివృద్ధికి సమగ్రతకు సమన్యాయానికి బిజెపి పరిపాలన ఎంతో ముఖ్యమని రాజ్యసభ సభ్యులు ఓబీసీ జాతీయ మూర్చ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు శనివారం సాయంత్రం ఎన్టీపీసీ శ్రీమయి గ్రాండ్ హొటల్లో జరిగిన పార్లమెంట్ స్థాయి బిజెపి ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ప్రభావరి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రామగుండం మంథని పెద్దపల్లి మంచిర్యాల చెన్నూరు బెల్లంపల్లి ధర్మపురి నియోజకవర్గాల నుంచి కీలకమైన బాధ్యులు హాజరయ్యారు. బిజెపి పరిపాలన నరేంద్ర మోడీ దూరదృష్టిని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని లక్ష్మణ్ కోరారు. దేశమంతా మోడీ ప్రభంజనం నడుస్తోందని తెలంగాణ అంతట బిజెపి అభ్యర్థుల గెల్పొందుతున్నారని ఆయన చెప్పారు. ఒక్క నిమిషం కూడా విశ్రమించకుండా ఎన్నికల వరకు ప్రతీ కార్యకర్త నాయకులు బాధ్యులు కృషి చేయాలని ఆయన కోరారు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాసులు భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాత శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి శ్రేణులు తనను సోదరునిగా గుర్తించి గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. తాను గెలిస్తే పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లోని ప్రజలకు ఉపయోగపడడమే కాకుండా ప్రతి బీజేపీ కార్యకర్త నాయకులకు చేదోడు వాదోడుగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో

సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ

పార్లమెంట్ ప్రబారినరేందర్ రెడ్డి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి

మంచిర్యాల రఘునాథ్ రావు

సుహాసిని రెడ్డి బీజేపీ ఇంచార్జీ కందుల సంధ్యారాణి కన్వీనర్ వెకటేశ్వర్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి బల్మూరి వనిత శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# లోకసభ సాదారణ ఎన్నికల నేపథ్యంలో విస్తృత తనిఖీలు





**- పోలీస్ కమిషనర్..**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్):** స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ఖమ్మం కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి అన్ని మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. సరిహద్దుతో పాటు నగరంలో రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి, సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. ఎన్నికల్లో డబ్బు, మాధకద్రవ్యాలు, మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు 21 స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, 22 ఫ్లైయింగ్ స్క్వార్డ్ టీమ్స్, సరిహద్దు చెక్ పోస్టులు, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 %ఇ%7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు. %వూ% మరియు పోలీస్ తనిఖీలలో మొత్తం రూ,,1,00,59,130/- సీజ్ చేశామని, %ఖీూ%, పోలీస్ %డ% ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా 46,36,883/- రూపాయల మద్యం బాటిల్స్, అదేవిధంగా 11,47,000/- లక్షల విలువ చేసే 44 కేజీల గంజాయి పోలీస్ %డ% ఎక్సైజ్ తనిఖీలలో సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.